ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
బాపట్ల జిల్లా వార్తలు
5
శనివారం 24 ఆగస్టు 2024





వేమూరు గ్రామ సభలో ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

పల్లెలకు.. పూర్వ వైభవం



- పంచాయతీల్లో కోలాహలంగా గ్రామసభలు
- గ్రామాల్లో సమస్యల పరిష్కారం దిశగా సభలు
- మౌలిక వసతుల కల్పనపై అభిప్రాయాల సేకరణ
- గాడి తప్పిన పాలనను చక్కదిద్దుతామన్న మంత్రులు, ఎమ్మెల్యేలు
- పల్లె ప్రజల ఇక్కట్లను తీర్చడమే గ్రామసభల లక్ష్యమన్న అధికారులు

బాపట్ల, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులేస్తోంది. ఈ క్రమంలో తొలిగా పంచాయతీలకు ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయగా.. శుక్రవారం గ్రామసభలను అట్టహాసంగా నిర్వహించింది. స్వర్ణ గ్రామ పంచాయతీ, పల్లె - పల్లెకు ప్రగతి శోభ పేరుతో ఉపాధి హామీ పథకాన్ని అమలు చేసేందుకు నిర్వహించిన గ్రామసభలు విజయవంతమయ్యా యి. పంచాయతీలను వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసి పల్లె ప్రగతిని పాతరేయగా కూటమి ప్రభుత్వం వాటి అభివృద్ధి కోసం నడుంకట్టింది. పంచాయతీలను తిరిగి గాడిన పెట్టడంతో పాటు గ్రామాల్లో పూర్తి స్థాయిలో మౌలిక వసతులు కల్పించి స్వర్ణ గ్రామాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం గ్రామసభలను నిర్వహించింది. ప్రజా భాగస్వామ్యంతో వారి అభీష్టం మేరకు సమస్యలు, అవసరాలపై చర్చించడానికి ఈ గ్రామసభలు వేదికలుగా మారాయి. ఐదేళ్లలో గ్రామాల్లో జరిగిన విధ్వంసాన్ని రూపుమాపి తిరిగి పూర్వ వైభవాన్ని నెలకొల్పడానికి, సమస్యల పరిష్కారం దిశగా గ్రామసభల సాక్షిగా తొలి అడుగుపడింది. వికసిత్ ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా స్వర్ణ పంచాయతీల రూపకల్పనకు శ్రీకారం చుట్టింది. శుక్రవారం జిల్లా వ్యాప్తంగా జరిగిన గ్రామసభలు ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగాయి. ఆయా సభల్లో ప్రజలతో పాటు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో పాటు వివిధ స్థాయిల్లోని ప్రజాప్రతినిధులతో పాటు అధికారులు కూడా పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. దీంతో ఆయా సభలకు పల్లె వాసుల నుంచి విశేష స్పందన లభించింది. గ్రామల్లో చేపట్టాల్సిన పనులను తెలియజేసేందుకు ప్రజలు పోటీ పడ్డారు. ప్రజాప్రతినిధులు, అధికారులు గ్రామ సభల్లో ప్రజల నుంచి ప్రతిపాదనలు స్వీకరించారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రగతి పనులు చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందించారు. గతంలో అధిక పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించేవారు కాదు. చేపట్టినా మొక్కుబడిగానే సాగేవి. అందులో ప్రజల పాత్ర శూన్యంగా ఉండేది. రాజకీయ నాయకులు వారి ఇష్టానుసారంగా వ్యవహరించే వారు. పల్లె ప్రజల ఆకాంక్షలను తెలుసుకునేవారు కాదు. ఈ సారి జిల్లా వ్యాప్తంగా జరిగిన గ్రామసభల తీరే వేరు. ప్రజలతో ప్రజాప్రతినిధులు, అధికారులు మమేకమయ్యే విధానాన్ని కూటమి ప్రభుత్వం గ్రామసభల ద్వారా అమలు చేసి చూసింది. గ్రామాల్లో సమస్యలతో పాటు అవసరమైన మౌలిక వసతుల గురించి స్వయంగా ప్రజలు ప్రజాప్రతినిధులు, అధికారులకు తెలియజేశారు. వ్యక్తిగత సౌకర్యాలు, పంచాయతీల అవసరాలు, అంతర్గత రహదారులు, మురుగు కాల్వల నిర్మాణం, నీటి సంరక్షణ చర్యలు ఉద్యాన, పట్టు పరిశ్రమ, పశువుల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన అనే అంశాలపై ప్రజలతో చర్చించారు. వీటి అమలుకు ప్రజల అభిప్రాయాలను స్వీకరించారు. పల్లెకు, పొలాలకు అవసరమైన పనులకు గ్రామసభల్లో గ్రామీణులు చర్చించి ఆమోదం తెలిపారు. వ్యవసాయ పనులను ఉపాధి హామీ పనులకు అనుసందానం చేసే ప్రక్రియలో భాగంగా తొలి అడుగు గ్రామసభల వేదికగా పడడంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామసభలను పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, జిల్లా నీటియాజమాన్య సంస్థ తదితర శాఖలు సంయుక్తంగా నిర్వహించాయి. ప్రధానంగా నాలుగు అంశాలతో గ్రామాభివృద్ధికి సరికొత్త కార్యచరణని రూపొందించారు. ప్రతీ ఇంటికి విద్యుత్, కుళాయి కనెక్షన్లు, వంటగ్యాస్, వ్యక్తిగత మరుగుదొడ్డి సదుపాయం ఉండేలా ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ప్రజాప్రతినిధులు, అధికారులు గ్రామసభల్లో స్పష్టం చేశారు.



రేపల్లె: ధూళిపూడిలో గ్రామసభలో మాట్లాడుతున్న రెవెన్యూ, స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖామంత్రి అనగాని సత్యప్రసాద్



కొల్లిపర: వల్లభాపురం గ్రామ సభలో మాట్లాడుతున్న మంత్రి నాదెండ్ల మనోహార్



బాపట్ల: మక్కెనవారిపాలెం గ్రామసభలో వచ్చిన వినతులను పరిశీలిస్తున్న మంత్రి గొట్టిపాటి



బాపట్ల: కంకటపాలెం గ్రామంలో గ్రామసభలో మాట్లాడుతున్న బాపట్ల శాసన సభ్యుడు వేగేశన నరేంద్రవర్మ



కొత్తపేట పంచాయతీ గ్రామసభలో మాట్లాడుతున్న చీరాల ఎమ్మెల్యే ఎంఎం. కొండయ్య



మార్టూరు మండల పరిధిలోని ఇసుకదర్శి గ్రామసభలో సమస్యలను వింటున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



దుగ్గిరాల: రేవేంద్రపాడు గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ పంచుమర్తి అనూరాధ

గ్రామాల అభివృద్ధికి కార్యాచరణ

మంత్రులు అనగాని, గొట్టిపాటి

బాపట్ల జిల్లా వ్యాప్తంగా 459 గ్రామ పంచాయతీలలో ఏకకాలంలో గ్రామసభలు నిర్వహించారు. ఆయా సభల్లో పల్లె ప్రజల ఇక్కట్లు చెప్పుకునేందుకు బారులు తీరారు. గ్రామాల అభివృద్ధికి ఈ సభల సాక్షిగా కార్యాచరణ రూపొందించారు. విద్యుత్, తాగునీటి కనెక్షన్లు, టాయిలెట్ సదుపాయం, వంటగ్యాస్ వంటి అంశాలపై చర్చించారు. ఇవే కాకుండా కాల్వల బాగు, అస్తవ్యస్తంగా ఉన్న డ్రెయినేజీ వ్యవస్థ, సీసీరోడ్లు, వీధి దీపాలు, అంతర్గత రహదారులు, ఇంకుడుగుంతలు తదితర అంశాలపై గ్రామసభల్లో ప్రస్తావించారు. మౌలిక వసతుల కల్పనకు దశల వారీగా ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తామని పల్లె ప్రజలకు భరోసా ఇచ్చారు. నగరం మండలం ధూళిపూడిలో జరిగిన గ్రామసభలో మంత్రి అనగాని సత్యప్రసాద్, కలెక్టర్ వెంకటమురళి పాల్గొని ప్రసంగించారు. గ్రామసభలు వేదికగా గ్రామాల్లోని సమస్యలపై అధ్యయనం చేసి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామని మంత్రి తెలిపారు. ఎంపీ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ సర్పంచ్‌లకు తగిన గౌరవం ఇచ్చి పంచాయతీలను పురోగమన బాట పట్టించడమే సభల ఉద్దేశమన్నారు. సంతమాగులూరు మండలం మక్కెనవారిపాలెం సభలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ పాల్గొన్నారు. ఐదేళ్లుగా గాడితప్పిన పంచాయతీలను తిరిగి గాడినపెట్టడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి తెలిపారు. మార్టూరు, ఇసుకదర్శి గ్రామసభల్లో పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పాల్గొన్నారు. పల్లెపల్లెకు ప్రగతి శోభే ధ్యేయంగా గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. గడచిన ఐదేళ్లలో గ్రామాల్లో అభివృద్ధి మచ్చుకైనా కన్పించలేదని కూటమి ప్రభుత్వం మొదటి నుంచి మొదలుపెట్టాల్సిన అవసరం ఏర్పడిందని వేమూరు గ్రామసభలో పాల్గొన్న ఎమ్మెల్యే నక్కా ఆనంద్‌బాబు చెప్పారు. ప్రజలకు తాగునీరు అందించడంతో పాటు రైతుల వెతలు తీర్చడమే ప్రధాన అజెండాగా సభలను ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు చీరాల ఎమ్మెల్యే ఎంఎం.కొండయ్య తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని కావూరివారిపాలెం, పిట్టువారిపాలెం, కొత్తపేట గ్రామసభల్లో ఆయన పాల్గొన్నారు. పంచాయతీలకు గత వైభవం కల్పించే దిశగా ప్రభుత్వం వేసిన తొలి అడుగే గ్రామసభలని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. బాపట్ల మండలం కంకటపాలెం సభలో ఆయన పాల్గొన్నారు.



అమృతలూరు గ్రామ సభలో మాట్లాడుతున్న బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్

అమరావతి రైలుకు.. తొలి అడుగు



- రాజధాని రైలుమార్గానికి రూ.50.01 కోట్లు
- ఈ ఏడాది బడ్జెట్‌లో తొలిగా నిధులు కేటాయింపు
- గుంతకల్లు డబ్లింగ్‌కు రూ.480 కోట్లు, బీబీనగర్‌కు రూ.220 కోట్లు
- మోటుమర్రి - విష్ణుపురం డబ్లింగ్‌కు కూడా నిధులు
- గుంటూరు డివిజన్ పరిధిలోని ప్రాజెక్టులకు రూ.1100 కోట్లకుపైగా నిధులు
- రైల్వే పింక్‌బుక్‌లో వెలుగుచూసిన కేంద్ర బడ్జెట్ కేటాయింపులు

గుంటూరు, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): అమరావతి రైలు మార్గానికి తొలి అడుగుపడింది. గత ఐదేళ్లుగా వైసీపీ పాలనలో నిర్లక్ష్యానికి గురైన రాజధాని రైలు మార్గానికి కూటమి ప్రభుత్వంలో తొలి ఏడాదిలోనే నిధులు కేటాయింపు జరిగింది. తొలిసారిగా రూ.50.01 కోట్ల నిధులను కేటాయించడంతో సాధ్యమైనంత త్వరలోనే పనులు ప్రారంభమౌతాయని పలువురు భావిస్తున్నారు. అమరావతి రైలుతో పాటు గుంటూరు రైల్వే డివిజన్‌కి సంబంధించి కొత్త ప్రాజెక్టులు, ఇప్పటికే నిర్మాణంలో ఉన్న వాటిని మరింత ముందుకు తీసుకెళ్లేలా కేంద్రం నిధుల కేటాయింపు జరిపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో గుంటూరు రైల్వే డివిజన్ పరిధిలోని ప్రాజెక్టులకు రూ.1100 కోట్లకు పైగా నిధులు కేటాయించడంపై రైల్వే వర్గాలతో పాటు ఉమ్మడి గుంటూరు జిల్లావాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పార్లమెంట్‌లో కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన నెల తర్వాత రైల్వే కేటాయింపులకు సంబంధించిన పింక్‌బుక్ ఎట్టకేలకు రైల్వేపోర్టల్‌లో అందుబాటులోకి రావడంతో ఈ అంశాలు వెలుగుచూశాయి. అటు కేంద్రం, ఇటు రాష్ట్రంలో ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వాలు(డబుల్ ఇంజిన్ సర్కార్) కావడంతో ఏపీకి బడ్జెట్ కేటాయింపుల్లో మరింత ప్రాధాన్యం ఇచ్చినట్లు తేలింది. సీఎం చంద్రబాబునాయుడు, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీల ప్రయత్నాలు ఫలించినట్లు అర్థమవుతోంది. ఇంచుమించు ఏడు, ఎనిమిదేళ్ల క్రితం అమరావతి రాజధాని నూతన రైలుమార్గానికి పింక్‌బుక్‌లో చోటు దక్కింది. ఆ తర్వాత తొలిగా ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయించి కేంద్రం ఉదారతను చాటుకున్నది. మరికొన్ని ప్రాజెక్టులకు కూడా భారీగానే నిధులు కేటాయించడంపై సర్వత్రా హర్షం వ్యక్తమౌతున్నది.

106 కిమీ పొడవున..

అమరావతి రాజధానికి రైలుమార్గం ఉంటే అభివృద్ధి వేగవంతంగా జరుగుతుందని 2014-19 మధ్యనే టీడీపీ ప్రభుత్వం ఆలోచన చేసింది. అప్పట్లో కేంద్రంలో ఉన్న ఎన్‌డీఏ-1 ప్రభుత్వంతో మాట్లాడి ప్రాజెక్టుని మంజూరు చేయించింది. ఈ రైలుమార్గం మొత్తం పొడవు 106 కిలోమీటర్లు. ఇందులో ఒక సెక్షన్ ఎర్రుపాలెం - నంబూరు మధ్య 55.8 కిలోమీటర్ల పొడవు, రెండోది అమరావతి - పెదకూరపాడు 24.5 కిలోమీటర్లు, మూడోది సత్తెనపల్లి - నరసరావుపేట 25 కిలోమీటర్ల పొడవునా డీపీఆర్ కూడా ఆమోదించారు. మొత్తం ప్రాజెక్టు నిర్మాణానికి రూ.2679.59 కోట్ల ఖర్చు అవుతుందని అంచనా వేశారు. ఈ రైలుమార్గానికి అవసర మయ్యే భూమిని రాష్ట్ర ప్రభుత్వం సేకరించి ఇవ్వాలి. అయితే ఎన్‌డీఏ-1 చివరలో బీజేపీ, టీడీపీకి మధ్య అభిప్రాయభేదాలతో ప్రాజెక్టు ముందుకు కదలలేదు. ఆ తర్వాత అధికారం చేపట్టిన వైసీపీ ప్రభుత్వం అసలు ఈ ప్రాజెక్టు ప్రస్తావన అనేది ఐదేళ్లలో తీసుకురాలేదు. దాంతో ఏటా కేంద్ర బడ్జెట్‌లో మొక్కుబడిగా రూ.లక్ష మాత్రమే కేటాయిస్తూ వచ్చింది. ఇప్పుడు మళ్లీ ఎన్‌డీఏ ప్రభుత్వం కేంద్రంలో ఏర్పడటం, అందులో టీడీపీ భాగస్వామ్యం కావడంతో అమరావతి రైలుమార్గానికి మళ్లీ మంచి రోజులొచ్చాయి.

డబ్లింగ్‌లకు నిధులే నిధులు..

ఇక నిర్మాణంలో ఉన్న నడికుడి - శ్రీకాళహస్తి నూతన రైలుమార్గం పనులను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కేంద్రం ప్రాధాన్యం ఇచ్చింది. ఎస్ ఫండ్ కింద రూ.250 కోట్లు, కేపిటల్ ఫండ్ కింద రూ.60 కోట్లు కలిపి మొత్తం రూ.310 కోట్లు కేటాయించింది. గుంటూరు - గుంతకల్లు డబ్లింగ్‌లో కీలకమైన నల్లమడ అటవీ ప్రాంతంలో పనులు చేపట్టాల్సి ఉన్నది. ఇందుకు ఖర్చు కూడా ఎక్కువ కానుండటంతో ఏకంగా ఈ బడ్జెట్‌లో రూ.480 కోట్లు కేటాయింపులు జరిపింది. రద్దీ మార్గాల్లో ఒకటిగా మారిన గుంటూరు - బీబీనగర్ డబ్లింగ్ కోసం ఇప్పటికే భూసేకరణ ప్రక్రియ ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్టుకి రూ.220 కోట్లు కేటాయించింది. విష్ణుపురం బైపాసు రైలుమార్గానికి రూ.20 కోట్లు, మోటుమర్రి - విష్ణుపురం డబ్లింగ్ ప్రాజెక్టుకి రూ.50 కోట్లు కేటాయించింది. 88 కిలోమీటర్ల పొడవునా నిర్మించనున్న ఈ రైలుమార్గంలో మోటుమర్రి వద్ద రైల్ ఓవర్ రైలు బ్రిడ్జిని కూడా నిర్మిస్తారు. అలానే గుంటూరు యార్డులో మల్టీ ట్రాకింగ్ కనెక్టివిటీ పనుల నిమిత్తం మరో రూ.50 కోట్లు కేటాయించింది.

ఆర్టీసీ బలోపేతానికి కృషి

- నిర్వీర్యం చేసి నష్టాల్లోకి నెట్టిన వైసీపీ
- త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం
- ఇంద్ర ఏసీ బస్సులను ప్రారంభించిన మంత్రి అనగాని

రేపల్లె, ఆగస్టు 23: ఆర్టీసీని జగన్ ప్రభుత్వం నిర్వీర్యం చేసి నష్టాల ఊబిలోకి నెట్టివేసిందని, అలాంటి సంస్థ బలోపేతానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. రేపల్లె ఆర్టీసీ డిపోలో ఇంద్ర ఏసీ బస్సులను శుక్రవారం మంత్రి, బాపట్ల ఎంపీ కృష్ణప్రసాద్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అధికారం చేపట్టిన 70 రోజుల్లోనే సుమారు 300పైగా కొత్త బస్సులను తాము తీసుకువచ్చామన్నారు. ఆర్టీసీని అభివృద్ధి పథంలో నడిపే దిశగా, ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చేలా తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణసౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఒక్క కొత్త బస్సును కూడా తెచ్చిన దాఖలా లేదన్నారు. రేపల్లె నుంచి హైదరాబాద్‌కు రెండు ఇంద్ర ఏసీ బస్సులను ప్రయాణికుల సౌకర్యార్థం ప్రారంభించామన్నారు. మరోరెండు హైటెక్ బస్సులు, నాలుగు ఆర్డనరీ బస్సులు కూడా డిపోకు రానున్నాయని తెలిపారు. రేపల్లె నుంచి మచిలీపట్నానికి రైల్వేలైన్ నిర్మాణం కొరకు ఎంపీ కృష్ణప్రసాద్ కృషి చేస్తున్నారన్నారు. తద్వారా కృష్ణా-గుంటూరు-బాపట్ల-ప్రకాశం జిల్లాల ప్రజలకు సముద్రతీర ప్రాంత గ్రామాలు మత్స్య సంపద ఎగుమతికి అవకాశం కలుగుతుందన్నారు. అనంతరం మంత్రిని ఇన్‌చార్జి డీఎం రాజశేఖర్, డీపీటీవో రవికాంత్‌లు సత్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వాకా వెంకటనారాయణ, కమలాకరరావు, చిట్టిబాబు, ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు.



ఇంద్ర బస్సులకు గుమ్మడికాయలతో హారతులిస్తున్న రెవెన్యూశాఖామంత్రి అనగాని సత్యప్రసాద్, ఎంపీ కృష్ణప్రసాద్

సబ్‌స్టేషన్ల సమీపంలో సోలార్ ప్లాంట్లు


- 12 ఎకరాల్లో ఏర్పాటు.. 3 మెగావాట్ల విద్యుదుత్పత్తి
- మక్కెనవారిపాలెం సభలో మంత్రి గొట్టిపాటి రవికుమార్

అద్దంకి, ఆగస్టు 23: విద్యుత్ సబ్‌స్టేషన్ల సమీపంలో సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. సంతమాగులూరు మండలం మక్కెనవారిపాలెంలో శుక్రవారం జరిగిన ఉపాధి హామీ పథకం సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సబ్‌స్టేషన్ల సమీపంలో 12 ఎకరాల చొప్పున భూములను ప్రభుత్వం కౌలుకు తీసుకుని సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తుందన్నారు. వీటి ద్వారా 3 మెగావాట్ల చొప్పున విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. విద్యుత్‌ను అదే సబ్‌స్టేషన్ నుంచి వినియోగించుకునే అవకాశం ఏర్పడుతుందన్నారు. ఇళ్లపై సోలార్ యూనిట్ల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని, మిగిలిన మొత్తాన్ని బ్యాంక్‌ల నుంచి రుణంగా ఇప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు. కేరళలో ఇప్పటికే ఈ విధానం అమలు జరుగుతుందని మంత్రి చెప్పారు.



గ్రామసభలో మాట్లాడుతున్న విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

ఆంధ్రజ్యోతి
నవ్య చిత్రజ్యోతి
శనివారం • 24 ఆగస్టు 2024
cinema@andhrajyothy.com



మహేశ్ సినిమా పేరు అదేనా?

మహేశ్‌బాబు హీరోగా రాజమౌళి దర్శకత్వంలో డా.కె.ఎల్.నారాయణ నిర్మించే చిత్రానికి సంబంధించి ఓ ఆసక్తికరమైన వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మహేశ్ పుట్టినరోజున సినిమాకు సంబంధించిన అప్‌డేట్ వస్తుందని ఆశగా ఎదురు చూసిన ఆయన అభిమానులు ఏదీ రాకపోవడంతో నిరాశకు గురయ్యారు. యాక్షన్ అడ్వెంచర్‌గా ఈ సినిమా ఉంటుందన్న సమాచారం తప్ప కొత్త వార్తలేమీ బయటకు రావడం లేదు. సినిమా టీమ్ మాత్రం ప్రీ ప్రొడక్షన్ వర్క్‌లో సీరియస్‌గా నిమగ్నమై ఉంది. ఇటువంటి నేపథ్యంలో ఒక ఆసక్తికరమైన వార్త బయటకు వచ్చింది. విజువల్ డెవలప్‌మెంట్ ఆర్టిస్ట్ టీపీ విజయన్ తన ఇన్‌స్టా స్టోరీస్‌లో బంగారు వర్ణంలో ఉన్న గద్ద రెక్కలు ఉంచి మహేశ్ సినిమా టైటిల్ ఇదే అని అర్థం వచ్చేలా పోస్ట్ చేయడంతో అభిమానుల్లో చర్చ మొదలైంది. ఈ సినిమాకు 'గరుడ' అనే టైటిల్ పెట్టవచ్చు అనే ఊహాగానాలు ఊపందుకొన్నాయి. గతంలో దర్శకుడు రాజమౌళి 'బాహుబలి' తర్వాత తను చేయబోయే ప్రాజెక్ట్ 'గరుడ' అని వెల్లడించారు. ఆ ప్రాజెక్ట్ ఇదే అయి ఉంటుందని, సినిమాకు 'గరుడ' అని పేరు పెడతారని సోషల్ మీడియాలో కామెంట్స్ పెడుతున్నారు. మహేశ్ చిత్రానికి 'గరుడ' టైటిల్ ఖాయమో కాదో అధికారికంగా వెల్లడించాల్సి ఉంది.

సమంతకు ఏమైంది?




సిటాడెల్ వెబ్‌సిరీస్ ఇండియన్ వెర్షన్ 'హనీ బన్నీ'తో ప్రేక్షకులను పలకరించనున్నారు సమంత. ఆమె సినిమాలు తగ్గించినా.. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ అభిమానులతో టచ్‌లో ఉంటున్నారు. అలానే అప్పుడప్పుడు పలు ఈవెంట్లలో పాల్గొని ఫ్యాన్స్‌ను ఖుషీ చేస్తుంటారు. అయితే ఇటీవల ముంబైలో జరిగిన ఓ కార్యక్రమానికి సమంత బ్లాక్ డ్రస్సులో వచ్చారు. ఈ సందర్భంగా తీసుకున్న వీడియోను ఆమె అభిమానులతో సోషల్‌మీడియాలో పంచుకున్నారు. ఇక అప్పటి నుంచి అభిమానుల కామెంట్లు మొదలైయ్యాయి. 'సమంతకు ఏమైంది... ఆమె మునుపటిలా ఎందుకు అందంగా కనిపించట్లేదు. బరువు తగ్గినట్లుంది. ముఖంలో ఆనందం కనిపించట్లేదు' అని పలువురు అభిమానులు ఆందోళన వ్యక్తం చేశారు.

రవితేజకు శస్త్ర చికిత్స



హీరో రవితేజ కుడిచేతికి సర్జరీ జరిగింది. చికిత్స చేసిన వైద్యులు ఆయనని ఆరు వారాల పాటు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. 'ఆర్‌టీ75' సినిమా చిత్రీకరణలో రవితేజకు ఇటీవలే స్వల్ప గాయమైంది. ఆ గాయాన్ని లెక్కచేయకుండా షూటింగ్‌లో పాల్గొన్నారు. దాంతో ఆ గాయం మరింత పెద్దదవ్వడంతో డాక్టర్లు సర్జరీ చేశారు. కాగా, 'సామజవరగమన' చిత్రానికి రచయితగా పనిచేసిన భాను భోగవరపు దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తున్నారు. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు.

అలా కామెంట్ చేసినందుకు చింతిస్తున్నా



హీరో నాని నటించిన తాజా చిత్రం 'సరిపోదా శనివారం'. ఈ చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా ఓ మీడియా సమావేశంలో పాల్గొన్న ఆయన ప్రభాస్‌పై అర్షద్ వార్సీ చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. 'ఆ వ్యాఖ్యల వల్ల అర్షద్‌కు ఎప్పుడూ రానంత ఫేమ్ వచ్చింది" అని అన్నారు. అయితే ఇప్పుడా మాటలు సోషల్‌మీడియాలో హాట్ టాపిక్కయ్యాయి. ఆ మాటల వల్ల సోషల్‌మీడియాలో అభిమానులు నాని వర్సెస్ అర్షద్ అంటూ రెండు వర్గాలుగా చీలిపోయారు. తాజాగా, 'సరిపోదా శనివారం' ప్రమోషన్స్ కోసం ముంబై వెళ్లిన నాని.. తాను అర్షద్‌పై చేసిన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చారు. "అర్షద్ చాలా గొప్ప నటుడు. ఆయన గురించి అలా మాట్లాడినందుకు బాధపడుతున్నాను. నటులుగా ఉన్నప్పుడు మాట్లాడే ప్రతీ మాట విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. లేదంటే అవి వైరల్ అయ్యి ప్రమాదంగా మారే అవకాశం ఉంది. ఇప్పుడు ప్రభాస్‌పై అర్షద్ చేసిన వ్యాఖ్యల్లో.. అర్షద్‌పై నేను చేసిన వ్యాఖ్యల్లో ఆ పొరపాటే జరిగింది. నిజానికి నేను అర్షద్‌ని అలా అనాలనుకోలేదు. నా మాటలు సోషల్‌మీడియా ద్వారా అలా తప్పుదోవ పట్టాయి. నేను ఆయనపై అలా మాట్లాడినందుకు వచ్చిన రియాక్షన్స్‌ను చూసి అర్షద్ పూర్తి ఇంటర్వ్యూ చూశాను. అందులో ఆయన మాట్లాడిన మాటలు తప్పుదోవ పట్టాయని అర్థమైంది. అదే విధంగా నా వ్యాఖ్యలు కూడా మరో రకంగా ప్రజల్లోకి వెళ్లాయి" అని పేర్కొన్నారు.

హేమపై నిషేధాన్ని తొలగించిన 'మా'



నటి హేమ ఊపిరి పీల్చుకున్నారు. ఆమెపై 'మా' (మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్) నిషేధాన్ని తొలగించింది. 'మా' అధ్యక్షుడు మంచు విష్ణు ఆదేశాల మేరకు ఎగ్జిక్యూటివ్ కమిటీ ఈ నిర్ణయం తీసుకుంది. మేలో జరిగిన ఓ రేవ్ పార్టీలో ఆమె డ్రగ్స్ తీసుకుందని.. పోలీసులు నిర్వహించిన డ్రగ్స్ టెస్టులో నిర్ధారణ కావడంతో ఆమెపై 'మా' సస్పెన్షన్ విధించింది. అయితే ఆమె అందులో నిరపరాధినని పేర్కొంటూ.. ఓ ల్యాబ్‌లో మెడికల్ టెస్టులు చేసుకుని ఆ నివేదికల్ని మంచు విష్ణుకు ఓ లేఖతో పాటు అందించారు. ఈ అంశాలన్నింటినీ పరిశీలించిన 'మా' ఆమెపై సస్పెన్షన్‌ను ఎత్తివేశారు.

సినీటాకు మంచు విష్ణు లేఖ

ప్రభాస్‌పై బాలీవుడ్ అర్షద్ వార్సీ చేసిన వ్యాఖ్యలు ఎంతటి దుమారాన్ని రేపాయో తెలిసిందే. ఈ వివాదంపై స్పందిస్తూ.. మంచు విష్ణు 'మా' తరఫున 'సినీటా' (సినిమా అండ్ టీవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్) అధ్యక్షురాలు పూనమ్ ఢిల్లాన్‌కు లేఖ రాశారు. "ప్రతీ ఒక్కరికి నచ్చినట్లు మాట్లాడే స్వేచ్ఛ ఉంది. కానీ ప్రభాస్‌ని కించపరుస్తూ అర్షద్ చేసిన వ్యాఖ్యల వల్ల అభిమానుల మనోభావాలు దెబ్బతిన్నాయి. సినీనటుల ఐక్యత, గౌరవాన్ని కాపాడటంలో ఎల్లప్పుడూ ముందుండే 'సినీటా'.. ఈ వివాదంపై స్పందిస్తుందని ఆశిస్తున్నాను. ఇలాంటి వ్యాఖ్యలు భవిష్యత్తులో మరోసారి పునరావృత్తం కాకుండా తగిన సూచనలు అర్షద్‌కు చేస్తారని ఆశిస్తున్నాను. మనమంతా ఒకే కుటుంబం. ఆ ఐక్యతను కొనసాగిద్దాం" అని లేఖలో పేర్కొన్నారు.

'ఎమర్జెన్సీ'ని బ్యాన్ చేయాల్సిందే!

సిక్కుల డిమాండ్



కంగనా రనౌత్ నటించిన 'ఎమర్జెన్సీ' చిత్రం ఇప్పుడు మరో వివాదంలో చిక్కుకుంది. సెప్టెంబర్ 6న ఈ సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. అయితే సిక్కుల మనోభావాలను దెబ్బ తీసే విధంగా 'ఎమర్జెన్సీ' చిత్రం ఉందనీ, సిక్కులకు వ్యతిరేకంగా రూపుదిద్దుకున్న ఈ సినిమాను వెంటనే బ్యాన్ చేయాలనీ, విడుదల చేయడానికి వీల్లేదని శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీ (ఎస్‌జీపీసీ) అకల్ తక్త్ డిమాండ్ చేశాయి. ఎస్‌జీపీఎస్ చీఫ్ హర్‌జిందర్ సింగ్ ధామి ప్రెస్‌మీట్ ఏర్పాటు చేసి కంగనను తీవ్రంగా విమర్శించడమే కాకుండా ఆమెపై కేసు పెట్టాలని కూడా కోరారు. సిక్కులను వ్యతిరేకించే సన్నివేశాలు ఈ మధ్య సినిమాల్లో ఎక్కువ అయ్యాయనీ, అందుకే సెన్సార్‌బోర్డ్‌లో సిక్కులకు కూడా తగినంత ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. 'ఎమర్జెన్సీ' చిత్రం తీస్తున్నట్లు 2021లో కంగనా ప్రకటించినప్పటి నుంచీ ఈ సినిమాకు చిక్కులే. ఇందులో ఆమె మాజీ ప్రధాని ఇందిరాగాంధీ పాత్రను పోషిస్తూ, దర్శకత్వం వహించారు. ఇది ఇందిరా గాంధీ బయోపిక్ కాదనీ, ఓ పొలిటికల్ డ్రామా అని ఎన్నో సార్లు కంగనా వెల్లడించానా వివాదాలు ఈ సినిమాను వదలేదు. ఎన్నో అవరోధాలు తట్టుకుని, విడుదలకు సిద్ధం చేస్తే ఇప్పుడు సిక్కుల నుంచి కంగనాకు ప్రతిఘటన ఎదురైంది.


పెళ్లిపీటలపై మరో హీరోయిన్!



తెలుగు హీరోయిన్లు వరుసగా పెళ్లి పీటలు ఎక్కుతున్నారు. హీరో కిరణ్ అబ్బవరం, హీరోయిన్ రహస్య గోరఖ్ పెళ్లి అయిన రోజునే అంటే గురువారం రాత్రే మరో హీరోయిన్ మేఘా ఆకాశ్, ఆమె చిరకాల ప్రియుడు సాయివిష్ణుల నిశ్చితార్థం కేరళలో జరిగింది. తమకు ఎంగేజ్‌మెంట్ జరిగిన విషయాన్ని గురువారం అర్ధరాత్రి వెల్లడించి, ఫొటోలు సోషల్ మీడియాలో షేర్ చేసింది మేఘా ఆకాశ్. పెళ్లి ఎప్పుడన్నది మాత్రం ఆమె పేర్కొనలేదు. సాయివిష్ణు, మేఘా ఆకాశ్ ఆరేళ్లుగా ప్రేమలో ఉన్నారట.









17,500 కి.మీ రోడ్లు వేసేందుకు ప్రణాళిక

- రూ.500 కోట్లతో నీటి సమస్య పరిష్కారం
- గ్రామాల అభివృద్ధికి రూ.990 కోట్లు
- రెవెన్యూశాఖా మంత్రి అనగాని



వినతి పత్రాన్ని పరిశీలిస్తున్న మంత్రి అనగాని సత్యప్రసాద్

రేపల్లె, ఆగస్టు 23: కూటమి ప్రభుత్వం ద్వారా రాష్ట్రంలోని పంచాయతీల అభివృద్ధికి కృషి చేయనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, స్టాంప్ శాఖామంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. నగరం మండలం ధూళిపూడిలో ఏర్పాటు చేసిన గ్రామసభకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. మంత్రి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం పంచాయతీలను నిర్వీర్యం చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా పంచాయతీల అభివృద్ధి కోసం మంజూరు చేసిన నిధులను దారి మళ్లించి జగన్ ప్రభుత్వం కోట్లు దోచుకుందన్నారు. పంచాయతీలకు మంజూరైన రూ.13 వేల కోట్లను జగన్ ప్రభుత్వం దారి మళ్లించిందన్నారు. పంచాయతీల అభివృద్ధికి రూ.990 కోట్లతో 15వ ఆర్థిక సంఘం ద్వారా నిధులు మంజూరు అయ్యాయని, రూ.500 కోట్లతో జలజీవన్ మిషన్ ద్వారా మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 70 రోజుల్లోనే ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో సీఎం చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ తీసుకువెళ్తున్నారని అన్నారు. రాష్ట్రంలో రహదారుల అభివృద్ధికి 17,500 కి.మీటర్లు రోడ్లు వేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. పంచాయతీల అభ్యున్నతి కోసం పవన్‌కల్యాణ్ ప్రత్యేక దృష్టిసారించారని చెప్పారు. పార్లమెంట్ సభ్యులు తన్నేటి కృష్ణ మాట్లాడుతూ ధూళిపూడి గ్రామంలో ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మంత్రి అనగాని సత్యప్రసాద్ చొరవతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను, సామాజిక ఆరోగ్య కేంద్రంగా అప్‌గ్రేడ్ చేసి 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి మాట్లాడుతూ 30 పడకల వైద్యశాలను ఏర్పాటు చేయడం మంత్రి అనగాని ముందు చూపన్నారు. రేపల్లె ఆర్డీవో హేలా షారోన్, డీసీహెచ్ డాక్టర్ శేషుకుమార్, డీఎంఅండ్‌హెచ్‌వో విజయమ్మ, జడ్పీటీసీ సభ్యురాలు నాగమణి, మాజీ ఎంపీపీ విచారపు వీరయ్య, మాజీ జడ్పీటీసీ మేకా వెంకట శివరామకృష్ణ,సంగం డైరీ డైరెక్టర్ ఎన్వీకే ప్రసాద్, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త మత్తి భాస్కరరావు పాల్గొన్నారు.

నిజాయితీగా పని చేయండి

- నిధులు దుర్వినియోగం చేస్తే సహించేదిలేదు..
- పనిచేయని వారిపై క్రిమినల్ కేసులు
- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్
- గ్రామసభలో అధికారులకు హెచ్చరిక



వల్లభాపురం గ్రామ సభలో మాట్లాడుతున్న మంత్రి నాదెండ్ల మనోహర్

కొల్లిపర, ఆగస్టు 23 : అధికారులు నిజాయితీగా పనిచేయాలని, నిధులు దుర్వినియోగం చేస్తే సహించేదిలేదని, నిజాయితీగా పని చేయని అధికారులపై అవసరమైతే క్రిమినల్ కేసులు పెట్టనున్నట్లు పౌరసరఫరాల శాఖమంత్రి నాదెండ్ల మనోహర్ హెచ్చరించారు. శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గ్రామసభల్లో భాగంగా మండల పరిధిలోని వల్లభాపురం పేరంటాళ్లమ్మ సెంటర్‌లో ఎంపీడీవో విజయలక్ష్మి అధ్యక్షతన గ్రామ సభ నిర్వ హించారు. కలెక్టర్ నాగలక్ష్మి, సబ్‌కలెక్టర్ ప్రఖార్‌జైన్‌తో కలిసి మంత్రి మనోహర్ గ్రామసభలో పాల్గొన్నారు. ఈ తొలుత శాఖల వారీగా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధుల ద్వారా గ్రామంలో ఏ విధంగా రైతులకు సహాయ పడ్డారో వివరించాలని మనోహర్ అధికారులను కోరటంతో వారి నుంచి సరైన సమాధానం రాకపోవటంతో ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎన్‌ఆర్‌జీఎస్ సిబ్బంది పని తీరు మార్చుకోవాలని హెచ్చరించారు. అనంతరం ప్రజలను ఏమైనా సమస్యలు ఉంటే చెప్పాలని అడగటంతో పెన్షన్‌లు, ఇళ్ల స్థలాలు, మంచినీటి సమస్య, ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం, మందులు, ఎరు వులు, పొలాలు వెళ్ళటానికి రహదారులు, డ్రైనేజీలు వంటి పలు సమస్యలపై మనోహర్‌కు వినతి పత్రాలు ద్వారా తెలియజేశారు.

ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ బాపూజీ గ్రామ స్వరాజ్యం కోసం కన్నకళలను నేరవేర్చేటందుకు ఎక్కడ అవినీతి లేకుండా పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడం కోసం ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ తీసుకున్న నిర్ణయం మేరకు రాష్ట్రవ్యాప్తంగా 13,362 గ్రామ సభలు నిర్వహించడం హర్షణీయమన్నారు. మూడు నెలల్లో నిధులు తీసుకువచ్చి గ్రామాలాభివృద్ధికి కృషి చేయనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో నిధులు దుర్వినియోగం జరిగాయని తాను ప్రక్షాళన చేయనున్నట్లు చెప్పారు. ప్రభుత్వం నిజాయితీగా పని చేస్తుందని అధికారులు కూడా నిజాయితీగా పని చేయాలని లేనిపక్షంలో వెళ్ళిపోవచ్చని తెలియజేశారు. రైతుల ప్రయోజనాలను కాపాడేలా ప్రభుత్వం ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ ప్రణాళికా బద్ధంగా గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. జిల్లాలో 300 ఎకరాల్లో హార్టికల్చర్‌ను సాగుచేసేలా లక్ష్యంగా పెట్టుకున్నామని అందుకు ప్రభుత్వం సహాయం చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ పద్మావతి, ఉపసర్పంచ్ అవుతు పోతిరెడ్డి, డ్వామా పీడీ ఉమాదేవి, ఉద్యానవన శాఖాధికారి రవీంద్ర, నాయకులు వంగా సాంబిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు ఉపాధి కల్పనే లక్ష్యం



మాట్లాడుతున్న చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి సునీత

భట్టిప్రోలు (కొల్లూరు), ఆగస్టు 23 : చేనేత పరిశ్రమను ప్రోత్సహించి కార్మికులకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కె.సునీత పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఐలవరం ఖాదీ సొసైటీలో టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ చేనేత పరిశ్రమ అభివృద్ధి కోసం ప్రకాశం పంతులు ఎంతో శ్రమించారన్నారు. ఆయన జయంతి వేడుకలను నిర్వహించి ఆయన జీవిత చరిత్ర తెలియజేయాలనే ఉద్దేశంతో ఖాదీ సొసైటీలు నిర్వహించినట్లు చెప్పారు. చేనేత కార్మికులు వస్త్రాల తయారీకి ఆసక్తి కనబరచాలన్నారు. చేనేత వస్త్రాల తరహాలోనే ఖాదీ వస్త్రాల తయారీ ఉంటుందని, కార్మికులకు ఎంత వేతనం కావాలో చెబితే ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళతామన్నారు. సొసైటీలో ఉన్న ఖాదీ వస్త్రాలను ఆమె పరిశీలన చేశారు. చేనేత జౌళి శాఖ కమిషనర్ జి.రేఖకారాణి, ఖాదీ ఇండస్ట్రీ బోర్డు సీఈవో నాయక్, జాయింట్ డైరెక్టర్ కె.కన్నబాబు, గుంటూరు, బాపట్ల డీహెచ్‌టీవోలు రాజ వర్ధన్, డిప్యూటీ కమిషనర్ నాగేశ్వరరావు, సర్పంచి కోటేశ్వరరావు, ఎంపీటీసీ శ్రీనివాసరావు, సొసైటీ మేనేజర్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

జిల్లా సబ్‌జూనియర్ ఖోఖో జట్ల ఎంపిక

నకరికల్లు, ఆగస్టు 23: సెప్టెంబరు 1న నరసరావుపేట శంకర భారతీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉమ్మడి గుంటూరు జిల్లా సబ్‌జూనియర్ బాలబాలికల ఖోఖో జట్ల ఎంపిక జరుగనున్నట్లు ఉమ్మడి గుంటూరు జిల్లా ఖోఖో అసోసియేషన్ కార్యదర్శి చింతా పుల్లయ్య తెలిపారు. ఎంపికైన జట్లు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారన్నారు. ఈ ఎంపికలో పాల్గొనే బాలబాలికలు అక్టోబరు 1, 2010న గాని ఆ తరువాత గాని పుట్టినవారై ఉండాలన్నారు. వయస్సు, ఎత్తు, బరువు కలిపి మొత్తం 217 పాయింట్లు మించి ఉండకూడదన్నారు. ఒక పాఠశాల నుంచి ముగ్గురు లేదా నలుగురు మాత్రమే పాల్గొనాలన్నారు. ఎంపికలకు వయస్సు ధ్రువీకరణ పత్రంతో హాజరుకావాలన్నారు. వివరాలకు నరసరావుపేట శంకర భారతీపురం ఫిజికల్ డైరెక్టర్ జి.ఝాన్సీరాణి 9949533234 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

ప్రకాశం బ్యారేజి దిగువకు 21,900 క్యూసెక్కులు

తాడేపల్లి టౌన్, ఆగస్టు 23: ఎగువ ప్రాజెక్టుల నుంచి నీటిని విడుదల చేస్తుండడంతో ప్రకాశం బ్యారేజి నుంచి దిగువకు నీటిని విడుదల కొనసాగుతోంది. పులిచింతల ప్రాజెక్టు నుంచి 38,742 క్యూసెక్కుల వరద నీరు ప్రకాశం బ్యారేజి వద్దకు చేరుతున్నట్లు నీటిపారుదల శాఖ జేఈ అజముద్దీన్ తెలిపారు. బ్యారేజి రిజర్వాయర్‌లో 12 అడుగుల నీటిమట్టం కొనసాగుతుండగా 30 గేట్లను 1 అడుగు ఎత్తి దిగువకు 21,900 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. తూర్పు, పశ్చిమ డెల్టా కాలువలకు 16,842 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు జేఈ తెలిపారు.

బెయిల్‌కి పూచీకత్తుగా నకిలీ పత్రాలు

కొల్లూరు, ఆగస్టు 23: బెయిల్‌కి పూచీకత్తుగా కోర్టుకు సమర్పించిన పత్రాలపై కోర్టు ఆదేశాల మేరకు తెనాలి పోలీసులు విచారణ జరిపారు. కొల్లూరు గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న బి.మల్లిఖార్జున సంతకం, స్టాంపులతో కొండేటి నాగజ్యోతి, కొండేటి గోపికృష్ణ, మండవ రమాదేవి పేర్లపై వారి ఆస్తికి సంబంధించిన విలువ ధ్రువపత్రాలను బెయిల్ నిమిత్తం ఈ నెల 13వ తేదీన మంజూరు చేసినట్లుగా కోర్టుకు సమర్పించారు. ఆ పత్రాలు ఒరిజినలా లేక నకిలీవా నిర్ధారించాలని కోర్టు వారు తెనాలి పోలీసులను ఆదేశించగా, వారు సంబంధిత కార్యదర్శికి పంపించారు. వాటిని పరిశీలించిన కార్యదర్శి ఆ పత్రాలు తాను మంజూరు చేయలేదని తన సంతకం ఫోర్జరీ చేయడంతో పాటు కార్యాలయ స్టాంపును కూడా తయారు చేసి వేసినట్లుగా గుర్తించారు. దీంతో సదరు వ్యక్తులపై కొల్లూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, కోర్టుకు సమర్పించిన అసలు పత్రాలు ఉంటేనే ఫిర్యాదు స్వీకరిస్తామని ఏఎస్‌ఐ చెప్పినట్లు కార్యదర్శి తెలిపారు.

సీఎంఏలో శ్రీమేధ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న అన్నా నందకిషోర్

గుంటూరు(విద్య),ఆగస్టు 23: జాతీయ స్థాయిలో ది ఇనిస్టిట్యూట్ ఆఫ్‌కాస్ట్ అకౌంటెన్సీ ఆఫ్ ఇండియా విడుదల చేసిన సీఎంఏ ఫలితాల్లో శ్రీమేధ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని ఛైర్మన్ అన్నా నందకిషోర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తమ విద్యార్థి షేక్ ఇర్ఫాన్ 557 మార్కులతో 19వ ర్యాంకు, అన్నా ధీరజ్ 543 మార్కులతో 27వ ర్యాంకు సాధించారని తెలిపారు. అదేవిధంగాడి.లక్ష్మీనరసింహా 460 మార్కులు, ఎన్.స్తుతిహర్షిత 448, టి.రూపశ్రీ 439, టి.వరలక్ష్మీ 436 మార్కులు సాధించారని తెలిపారు. విద్యార్థులను డైరెక్టర్ శ్రీలక్ష్మీ, అధ్యాపకులు అభినందించారు.

సప్త పర్వతాలు అధిరోహించడమే లక్ష్యం



సర్టిఫికెట్, మెడల్‌తో అన్నపూర్ణ

తాడేపల్లి టౌన్, ఆగస్టు 23: ఐరోపా ఖండంలోని అతి పెద్దదైన ఎల్బ్రస్ పర్వతాన్ని అలవోకగా అధిరోహించిన బండారు అన్న పూర్ణ శుక్రవారం గుంటూరు జిల్లా తాడేపల్లిలోని ఆమె సొంతింటికి వచ్చారు. శ్రావణ శుక్రవారం సందర్భంగా పూజలు చేసుకుని కుటుంబసభ్యుల నడుమ ఆనందోత్సాహాలతో గడిపారు. ఈ సం దర్భంగా ఆమె విలేకర్లతో మాట్లాడు తూ బాల్యం నుంచి కొండలు ఎక్కడానికి, పర్వతారోహణ ఆసక్తి ఉన్నా ఎవరూ స్వాగతించే వారు కాదని అన్నారు. తండ్రి రామచంద్రరావు స్ఫూర్తి , భర్త మహేష్‌రెడ్డి ప్రోద్బలంతో తాను అనుకున్న లక్ష్యాలను సాధించగల్గుతున్నానని తెలిపారు. మెరైన్ కోట్స్ ఫిప్స్‌లో పెయింటింగ్ మార్కెటింగ్ చేసే భర్త మహేష్‌రెడ్డి ఉద్యోగరీత్యా సౌదీలోని జెడ్డాలో నివాసం ఉంటున్నామని చెప్పారు. అక్కడే ఇంటర్నేషనల్ ఇండియన్ స్కూల్‌లో బయాలజీ టీచర్‌గా పని చేస్తున్నట్లు అన్నపూర్ణ తెలిపారు.



ఉద్యోగావకాశాలు

→ బియ్యం షాపు నందు పని చేయుటకు గుమాస్తా కావలెను. వయస్సు : 30 సం॥లోపు యువకులు కావలెను. అడ్రస్ : వెంకట సీతా వరలక్ష్మి ట్రేడర్స్, స్టార్ గర్ల్స్ హైస్కూల్ ఎదురు, నగరం పాలెం, గుంటూరు. జీతం : 15,000/-.
AJG-191824

→ అకౌంటెంట్ కావలెను : Tally తెలిసిన లేడీ అకౌంటెంట్ గుంటూరు సిటీలో మా ఆఫీస్ నందు పనిచేయుటకు ఆసక్తి కల వారు సంప్ర॥ 9701689312.
RK-1739

→ గుంటూరులో మార్బుల్ గ్రానైట్ వర్క్ చేయుటకు మార్బుల్ మేస్త్రి కావలెను. సంప్రదించండి సెల్ : 8886868771, 8500815379.
AJG-191959

→ గుంటూరు, పరిసర ప్రాంతాలలో ప్రముఖ పురుగు మందు కంపెనీలో పనిచేయుటకు యువకులు కావలెను. అర్హత: డిగ్రీ, జీతం :15000, TA+DA-3000/- (టూ వీలర్ కావలెను.) సంప్ర॥ 81850 46367
AJG-203053

→ Intel High School, Perecherla, Wanted Hindi Teachers to Teach 9th & 10th Classes, Salary :- 25,000 to 30,000. Part Time / Full Time. Cont: 9908098073.
RK-2153

→ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను / పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 18k. Ph: 9160900024, 9640400073
AJH-16356

→ బార్ & రెస్టారెంట్‌లో పనిచేయుటకు P/F టైం సప్లయర్లు, లిక్కర్ బాయ్స్, సూపర్‌వైజర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు కావలెను. రూం+ భోజన సదుపాయం కలదు. సంప్రదించవలసిన సెల్: 81431 98968, 95732 71161.
AJL-195735

→ TRANSPORT MANAGER * Graduate Male candidate with minimum experience of 10 to 15 years in transport industry. * Arranging driver for 40' feet trailer. * Handling entire transport operations and maintenance. CONTACT : 8125515555
AJH-0592

వాహనాల అమ్మకము

→ కారు అమ్మబడును : INDUS IND Bank (1) AP 07DE 6111, Model-2017, Maruti Baleno, (2) AP 21BK 4106, Model- 2015, Honda Amaze. Cont : 9959350260
RK-1734

→ కారు అమ్మబడును : INDUS IND Bank- Guntur (1) AP 07EA 8654, Model-2018, Maruti Ertiga-VDI, (2) AP 07DK 0738, Model- 2017, Honda Amaze. Cont : 9959350260
RK-1735

PLOT FOR SALE

→ CRDA approved Chodavaram, Vijayawada gated layout Plots, 15 minutes from Benz Circle beautiful location between Krishna River & KEB Canal. M-9948099840, 9866602266
AJH-98269

స్థలం అమ్మకము

→ నవ్యాంధ్ర రాజధాని అమరావతిలోని వెంగళాయపాలెం గ్రామ పంచాయితీ పరిధిలో ప్లాట్ నెం: 7-86-406- 2193-25- హెచ్2ఏ లో గల చ.గ. 120లు గల వాణిజ్య స్థలము అమ్మబడును. గజం కేవలం 60,000/- మాత్రమే. Cont : 8919250950.
AJG-191809

బిల్డింగ్ అమ్మకము

→ గుంటూరు సిటీలోని సుబ్బారెడ్డి నగర్, 4th లైన్‌లో 80 గజాల ఉత్తరం ఫేసింగ్ G+1 బిల్డింగ్ అమ్మకానికి కలదు 60 అడుగుల రోడ్డు సంప్ర॥ 8099147726.
AJG-191823

ఇల్లు అమ్మకము

→ 170 చదరపు గజాలలో రెండు పోర్షన్లుగా వున్న తూర్పు ఫేస్ ఇల్లు అమ్మకమునకు కలదు. శ్రీశైలం కాలనీ (ఉడా అప్రూవ్డ్) వెంగళాయపాలెం, గుంటూరు రూరల్ మండలం, సంప్ర॥ 9246740005.
RK-1737

→ 1030 గజాలు (ఉడా అప్రూవ్డ్) తూర్పు ఫేస్ ఫామ్ హౌస్ ఇల్లు అమ్మకమునకు కలదు. శ్రీశైలం కాలనీ, వెంగళాయపాలెం, గుంటూరు రూరల్ మండలం, సంప్ర॥ 9246740005.
RK-1736

BUSINESS OFFER

→ వాలంటీర్స్ Male & Females కి శుభవార్త నెలకు లక్ష రూపాయలకు పైగా 1 సం.లో 25 లక్షల నుండి 50 లక్షల వరకు సంపాదించుకొనే అద్భుత అవకాశం విజయా శాండల్ వుడ్ ప్రొడక్ట్స్ సం.99497 96940
AJB -194846

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనల కొరకు
ఈ క్రింది నెంబరును సంప్రదించగలరు
99854 03281
సమయం :
ఉ॥ 10:00 గం॥ల నుండి
సా॥ 06:00 గం॥ల వరకు
(సోమవారం నుండి శనివారం వరకు)

అద్దెకు

→ గుంటూరు, పలకలూరు రోడ్డు, విజ్ఞాన్ కాలేజ్ & గుంటూరు క్లబ్ దగ్గర "అవాస" గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్‌మెంట్‌లో 3BHK-2000 Sft. హిందూ నివాస కుటుంబానికి అద్దెకు ఇవ్వబడును. సంప్ర॥ 99495 36233.
AJG-191820

→ గుంటూరు సిటీలోని అశోక్ నగర్ 3/1 నందు 1st ఫ్లోర్ (2200 Sq.f), 2nd ఫ్లోర్ (2200 Sq.f) కమర్షియల్ అన్ని వసతులతో అద్దెకు కలదు. సంప్ర॥ 8500130598.
AJG-191810

కమర్షియల్

→ గుంటూరు, అమరావతి రోడ్డు ఆలా హాస్పిటల్ ప్రక్కన గ్రౌండ్ ఫ్లోర్ & 1st, 2nd ఫ్లోర్స్ షాపులకు, MNC బ్యాంకులకు, ఆఫీసులకు అద్దెకు ఇవ్వబడును. ఫోన్ నెంబర్ : 9394107198.
RK-1738


జ్యోతిష్యాలయం

→ శ్రీలక్ష్మీప్రభ జ్యోతిష్యాలయం వాస్తు, జాతకం, జ్యోతిష్యం, విద్యా, వివాహం, విదేశీ ఉద్యోగం, ఆర్థిక, మానసిక, వ్యాపారం, కోర్టు ఇంటి సమస్యలకు రెమిడీస్ గొర్లె సత్యనారాయణ సిద్ధాంతి, గుంటూరు. ఫోన్ : 98491 68310
AJG-191811

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

సదా మీ సేవలో



అచిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న **ఆంధ్రజ్యోతి** కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!

ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు. పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు

ఇట్లు : బ్రాంచ్ మేనేజర్

గుంటూరు 1 టౌన్	- 97036 18725
గుంటూరు 2 టౌన్	- 99854 01056
తెనాలి	- 99854 11202
నరసరావుపేట	- 99854 11206
బాపట్ల	- 99663 35084
పిడుగురాళ్ళ	- 93909 05725
మంగళగిరి	- 93986 73618
అమరావతి	- 95027 86195
పొన్నూరు	- 97042 99094
రేపల్లె	- 99854 12254
చిలకలూరిపేట	- 99639 84109
వినుకొండ	- 99662 50266
మాచర్ల	- 88861 19952
సత్తెనపల్లి	- 91103 23914
ప్రత్తిపాడు	- 63004 34285

సర్క్యులేషన్ మేనేజర్ : 99854 11214

వైసీపీ ఎంపీపీ రాజీనామా



సంతోష రూపవాణి

దుగ్గిరాల, ఆగస్టు 23: దుగ్గిరాల మండల అధ్యక్షురాలు దానబోయిన సంతోషరూపవాణి తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు శుక్రవారం ప్రకటించారు. అనివార్యకారణాలతో రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించిన ఆమె తనకు సహకరించిన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. గత మండల పరిషత్ ఎన్నికల్లో ఎంపీపీ స్థానం బీసీ(మహిళ)కి రిజర్వ్ చేశారు. కాగా మొత్తం 18 స్థానాల్లో తె.దే.పా 9, జనసేన 1, మొత్తం 10 మంది సభ్యుల మద్దతుతో తె.దే.పా సభ్యులు విజయం సాధించి 2 స్థానాలు ఆధిక్యత కలిగి ఉన్నారు. సభ్యుల సంఖ్య ప్రకారం గెలుపొందిన వారిలో తె.దే.పాకు చెందిన ఏకైక బీసీ(ముస్లిం మైనార్టీ) సభ్యురాలు చిలువూరు ఎంపీటీసీ షేక్ జబీన్‌కు ఎంపీపీ పదవి దక్కాల్సి ఉంది. ఆమె కుటుంబీకులందరికీ బీసీ సర్టిఫికెట్లు ఉన్నప్పటికీ, పలు రాజకీయ కారణాలతో అప్పటి తహసీల్దార్ మల్లీశ్వరి తమకు బీసీ సర్టిఫికెట్ ఇవ్వడం లేదంటూ, తనకు జరిగిన అన్యాయంపై హైకోర్టును ఆశ్రయించినప్పటికీ ఫలితం లేకపోయింది. కారణాలేవైనప్పటికీ తె.దే.పా అధికారంలోకి వచ్చాక జరిగిన తొలి మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలోనే ఎంపీపీ రాజీనామానాతో జబీన్‌ను ఎంపీపీగా ఎన్నుకునేందుకు మార్గం సుగమమైంది.

అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఇద్దరు ఎంపిక



షానూన్, సాదియా అల్‌మాస్‌తో అసోసియేషన్ ప్రతినిధులు

మంగళగిరి సిటీ, ఆగస్టు 23: ఈ నెల 28 నుంచి సెప్టెంబరు 8వ తేదీ వరకు మాల్టా దేశంలో జరుగనున్న అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్ పోటీలకు భారత జట్టు తరపున ప్రాతినిధ్యం వహించేందుకు గుంటూరు జిల్లా నుంచి ఇద్దరు మహిళా లిఫ్టర్లు ఎంపికైనట్లు పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొమ్మాకుల విజయ భాస్కరరావు, ప్రధాన కార్యదర్శి షేక్ సంధాని తెలిపారు. జూనియర్స్ 43 కిలోల విభాగంలో తెనాలి పట్టణానికి చెందిన ఎం.షానూన్, 57 కిలోల విభాగంలో మంగళగిరికి చెందిన షేక్ సాదియా అల్‌మాస్ ఎంపికైనట్లు వెల్లడించారు. ఎంపికైన లిఫ్టర్లు అంతర్జాతీయ వేదికపై అద్భుతంగా రాణించి దేశానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. షానూన్, సాదియా అల్‌మాస్‌ను రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు గంటా వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సకల సూర్యనారాయణ, ప్రతినిధులు సకల కోటేశ్వరరావుర, మద్ది ప్రభాకర్ తదితరులు అభినందించారు

టీడీపీలో చేరిన నకరికల్లు ఎంపీపీ



కన్నా సమక్షంలో టీడీపీలో చేరిన నకరికల్లు ఎంపీపీ,వైసీపీ నేతలు

నకరికల్లు,ఆగస్టు23: నకరికల్లు మండల పరిషత్ అధ్యక్షురాలు మేచారపు అనూరాధ ఆమె భర్త రామాంజినేయులు ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ సమక్షంలో శుక్రవారం టీడీపీలో చేరారు. గుండ్లపల్లికి చెందిన అనూరాధ వైసీపీ ఎంపీటీసీగా గెలిచి ఎంపీపీగా ఎన్నికైనారు. ఎంపీపీతో పాటు గుండ్లపల్లి ఉపసర్పంచి జూపల్లి మోషయ్య, పగడాల బోదయ్య, మేకల దానియేలు, మేచారపు బ్రహ్మయ్య వైసీపీని వీడి టీడీపీలో చేరారు. ఎన్నికలకు ముందే వైసీపీ కి చెందిన జడ్పీటీసీ జూనెబోయిన హరీష్ టీడీపీలో చేరారు.

1.0551 ఎంయూల విద్యుదుత్పత్తి

రెంటచింతల, ఆగస్టు 23: సాగర్ టెయిల్‌పాండ్ విద్యుత్ ప్రాజెక్టులో గురువారం రాత్రి 12 గంటల వరకు 2 యూనిట్ల ద్వారా 1.0551 ఎంయూల విద్యుత్ ఉత్పత్తి చేసినట్లు ఎస్‌ఈ కె.వెంకటరమణ చెప్పారు. ప్రాజెక్టుకున్న 3 గేట్లను ఎత్తి 21,258, టీఆర్‌సీ ద్వారా 8512 క్యూసెక్కులు పులిచింతలకు విడుదల చేస్తున్నామన్నారు. సాగర్ నుంచి 29700 క్యూసెక్కులు వస్తుందన్నారు. రిజర్వాయర్‌లో 7.05 టీఎంసీల నీరుందన్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

- విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.4.75
- నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	114, 122, 133
చికెన్ విత్ స్కిన్	216.00
చికెన్ స్కిన్ లెస్	226.00

టీడీపీ వర్గీయులపై వైసీపీ దాడి

- టీడీపీ కార్యకర్తకు కత్తిపోట్లు



కత్తి పోట్లకు గురైన మధన మోహన్

పొన్నూరుటౌన్, ఆగస్టు23: టీడీపీ కార్యకర్తలపై వైసీపీ నాయకుడు కత్తితో దాడి చేసిన సంఘటన పొన్నూరు మండలం మునిపల్లె గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల మేరకు మునిపల్లె గ్రామానికి చెందిన అన్నప్పురెడ్డి మధన మోహన్, శ్రీకాంత్ టీడీపీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. 2019 ఎన్నికల సమయంలో వైసీపీ నాయకుడు గోపిశెట్టి శివ నాగేశ్వరరావు టీడీపీ కార్యకర్తలపై దాడి చేయటమే కాకుండా తిరిగి వారిపైనే కేసులు పెట్టించారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కూడ మదన్ మోహన్ టీడీపీలో క్రియాశీలకంగా వ్యవహరించాడు. దీంతో ఎరువులు తెచ్చుకోవడానికి మదన్ మోహన్ వెళ్తుండగా గోపిశెట్టి శివనాగేశ్వరరావు కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపడిచాడు. అడ్డుకోబోయిన శ్రీకాంత్ కూడా గాయపడ్డాడు. కత్తిపోట్లకు గురైన మదన్‌మోహన్‌పై శివనాగేశ్వరరావు కుటుంబ సభ్యులు కూడా సీసాలతో దాడి చేసినట్లు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితులు పొన్నూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. రూరల్ పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

టీడీపీ కార్యకర్తపై హత్యాయత్నం



చికిత్స పొందుతున్న మక్కెన స్వామి

వినుకొండటౌన్, ఆగస్టు 23: మండలంలోని పిట్టంబండ గ్రామంలో మాజీ ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు పీఏ శివ ఆధ్వర్యంలో టీడీపీ కార్యకర్త మక్కెన స్వామిపై హత్యాయత్నానికి పాల్పడిన సంఘటనపై గురువారం పోలీసులకు ఫిర్యాదు అందింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు రంజిత్ సింగ్ కాపు కాచి బీరు బాటిల్స్, కర్రలతో దాడి చేయడంతో స్వామికి తీవ్రగాయాలు అయ్యాయి. ప్రథమ చికిత్స అనంతరం స్వామిని నర్సరావుపేటలోని ఆసుపత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు, పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

46,598 టిక్కీల మిర్చి అమ్మకం

గుంటూరు, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు శుక్రవారం 41,847 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా అందులో 46,598 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్‌కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఐ వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. ఇంకా యార్డులో 14,813 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			ఏసీ కామన్ వెరైటీ		
334	7500	17000	334	9200	13500
నెంబరు. 5	10000	12500	నెంబరు. 5	9500	12200
273	10000	12500	273	10000	12500
341	8700	16500	341	9000	15000
4884	10600	12500	4884	9000	10000
సూపర్ 10	12700	12700	సూపర్ 10	11500	11500
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ			ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	7500	18700	తేజ	9000	18800
బ్యాడిగి	9000	16000	బ్యాడిగి	8500	13000
దేవనూరుడీలక్స్	8500	14500	దేవనూరుడీలక్స్	8500	16000
తెల్లకాయలు	4500	12000	తెల్లకాయలు	5000	11500

బాపట్ల వార్తలు

◆ బాపట్ల ◆ వేమూరు ◆ రేపల్లె

బ్రిటీష్ తూటాలకు ఎదురొడ్డి నిలిచిన ధైర్యశాలి ఆంధ్రకేసరి

● కలెక్టర్ జె.వెంకటమురళీ

బాపట్ల, ఆగస్టు 23: బ్రిటీష్ తూటాలకు ఎదురొడ్డి నిలిచిన ధైర్యశాలి ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు స్ఫూర్తితో ముందుకు సాగాలని కలెక్టర్ జె.వెంకటమురళీ తెలిపారు. ఆంధ్రకేసరి జయంతి కార్యక్రమం శుక్రవారం కలెక్టరేట్‌లో జరిగింది. పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రకాశం పంతులు పటానికి జాయింట్ కలెక్టర్ బి.సుబ్బారావుతో కలిసి పుష్పాంజలి ఘటించారు. స్వాతంత్ర్యం కొరకు ఎన్నో ఉద్యమాలను నడిపిన స్వాతంత్ర్య సమరయోధులుగా టంగుటూరి ప్రకాశం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సీహెచ్ సత్తిబాబు, ఉపకలెక్టర్ లక్ష్మీకుమారి, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎస్.విజయమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.



ప్రకాశం పంతులు పటానికి పుష్పాంజలి ఘటిస్తున్న కలెక్టర్ వెంకటమురళీ, ఎస్పీ తుషార్ డూడీ

మహనీయుని జీవితం ఆదర్శంగా తీసుకొని ప్రజలకు నిజాయితీగా సేవలందించాలని ఎస్పీ తుషార్ డూడీ తెలిపారు. బాపట్ల జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన పటానికి పుష్పాంజలి ఘటించి అక్కడ జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ప్రకాశంపంతులు జీవితం దేశభక్తితో కూడిన పోరాటం మనందరికి స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టిపి విఠలేశ్వర్, ఏవో శ్రీనివాసరావు, ఏఆర్‌డిఎస్పీ చంద్రమోహన్, వెల్ఫేర్‌ఆర్‌ఐ శ్రీనివాసరెడ్డి, అడ్మిన్ ఆర్ఐ మౌలుద్దీన్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పట్టణంలోని డాక్టర్ ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని అసోసియేట్ డీన్ డాక్టర్ డీడీ స్మిత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రకాశం పంతులు పటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి.రవిబాబు, హెచ్‌వీ హేమ్‌కుమార్, డాక్టర్ బి.శ్రీనివాసులురెడ్డి, డాక్టర్ కేవీఎస్ రామిరెడ్డి, డాక్టర్ బి.రాజ్‌కిరణ్, కె.లావణ్య, డాక్టర్ ఎ.శ్రీనివాసరావు, డాక్టర్ ఆరుద్ర అశోక్‌కుమార్, రత్నరాజు తదితరులు పాల్గొన్నారు.

● వేమూరు, ఆగస్టు 22 : 1940-1950 దశకాల్లో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో ప్రముఖంగా వెలుగొందిన వ్యక్తులలో టంగుటూరి ప్రకాశం పంతులు ఒకరని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అన్నారు. వేమూరులో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రకాశం పంతులు జయంతి నిర్వహించారు. ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో జన్మించి వారాలు చేసుకుంటూ చదువుకుని ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగారని అలాంటి నాయకుని జీవిత చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని అన్నారు. సర్పంచ్ లక్ష్మీ తిరుపతమ్మ, తహసీల్దార్ సుశీల, పలువురు అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

● రేపల్లె, ఆగస్టు 23 : ప్రజల కోసం ఎన్నో నూతన విధానాలను ఆవిష్కరించి ప్రజాసేవ చేసిన నాయకుడు టంగుటూరి ప్రకాశం పంతులు అని ఆర్డీవో కార్యాలయం ఏవో జాన్‌పీటర్ అన్నారు. ఆర్డీవో కార్యాలయంలో ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశంపంతులు జయంతి సందర్భంగా శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రకాశంపంతులు ఆశయాలను పుణికిపుచ్చుకుని ముందుకు పయనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ బడుగు విజయేంద్రరావు, సిబ్బంది పాల్గొన్నారు.

● పిట్టలవానిపాలెం, ఆగస్టు 23 : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గ్రంథాలయాధికారి ఎం.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పాఠశాలల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు శ్యామల అధ్యక్షతన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశంపంతులు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. టంగుటూరి ప్రకాశంపంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జేసీ శ్రీనివాస్, శ్రీనివాస్‌నాయక్, కె.సుజాత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పొగాకు రహిత సమాజమే విద్యార్థుల లక్ష్యం కావాలి

● బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ప్రసూనా రాణి

బాపట్ల, ఆగస్టు 23 : ధూమపానం, పొగాకు ఉత్పత్తుల వినియోగానికి యువత దూరంగా ఉండాలని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి.ప్రసూనా రాణి తెలిపారు. పొగాకు రహిత సమాజమే లక్ష్యంగా విద్యార్థులను చైతన్య పర్చేందుకు శుక్రవారం టుబాకో ఫ్రీయూత్ 2.0 ర్యాలీని శుక్రవారం ఆమె ప్రారంభించారు. అసోసియేట్ డీన్ మాట్లాడుతూ క్యాన్సర్, శ్వాసకోశ వ్యాధులకు ప్రధాన కారణమైన ధూమపానాన్ని విడనాడాలని, ఆరోగ్యవంతమైన పర్యావరణం కోసం విద్యార్థి దశలో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ధూమపానం వద్దు-జీవితమే ముద్దు, ధూమపానాన్ని నిషేదిద్దాం, ఆరోగ్యంగా జీవిద్దాం వంటి నినాదాలతో ప్రారంభమైన ఈ ర్యాలీ వ్యవసాయ కళాశాల నుంచి గడియార స్తంభం సెంటర్, రథం బజారు, మహాత్మాగాంధీరోడ్డు మీదగా పాతబస్టాండ్ చేరుకొని అక్కడ మానవహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ కాట్రగడ్డ శ్రీనివాసరావు, డాక్టర్ ఎం.శ్రీనివాసరావు, డాక్టర్ కె.విజయ్‌ప్రకాష్, డాక్టర్ ఎం.సంధ్య తదితరులు పాల్గొన్నారు.

CUB
TRUST AND EXCELLENCE SINCE 1904

సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్
క్రెడిట్ రికవరీ మరియు మేనేజ్‌మెంట్ శాఖ
పరిపాలనా కార్యాలయము : నం. 24-B, గాంధీనగర్,
కుంబకోణం - 612001. ఇ-మెయిల్ ID: crmd@cityunionbank.in
ఫోన్ : 0435-2432322. ఫ్యాక్స్ : 0435-2431746

SARFAESI చట్టం 2002 క్రింద రీ-టెండరు - సహిత - వేలం అమ్మకం ప్రకటన

ఋణగ్రహీతలు/హామీదారులు : నం. 1) శ్రీ గొల్లప్రోలు కృష్ణ, తండ్రి శ్రీ రాములు, డి.నం.1-38/ఎ, బచ్చులవారిపాలెం, పుల్లరివారి పాలెం, వేటపాలెం మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523187 నం.2) శ్రీమతి గొల్లప్రోలు సుబ్బాయమ్మ, భర్త గొల్లప్రోలు కృష్ణ, డి.నం.1-38/ఎ, బచ్చులవారిపాలెం, పుల్లరివారి పాలెం, వేటపాలెం మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523187. నం.3) మెసర్స్ కైలాస్ హేచెరీ, డి.నం.2/238, బచ్చులవారిపాలెం, పుల్లరివారిపాలెం, వేటపాలెం మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్- 523187. నం.4) మెసర్స్ తేజ ఆక్వా ఎంటర్‌ప్రైజెస్, డి.నం.3/70, పుల్లరివారి పాలెం గ్రామం, రామన్నపేట, వేటపాలెం మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523187. నం.5) శ్రీ మాచని మాధవ, తండ్రి వెంకటస్వామి, డి.నం.1-60, బచ్చులవారిపాలెం, పుల్లరివారిపాలెం, వేటపాలెం మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523187. నం.6) శ్రీ కోల శ్రీనివాస రావు తండ్రి బాల రావయ్య, డి.నం.6-109ఎ, పందిళ్లపల్లి గ్రామం, వేటపాలెం మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523187, నం.7) శ్రీ గొల్లప్రోలు తులసీరామ్ తండ్రి శ్రీ రాములు, డి.నం.1-38, బచ్చులవారిపాలెం, పుల్లరివారిపాలెం, వేటపాలెం మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523187. నం.8) శ్రీ గొల్లప్రోలు రాజా తండ్రి శ్రీ రాములు, డి.నం.1-38/ఎ, బచ్చులవారిపాలెం, పుల్లరివారి పాలెం, వేటపాలెం మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్- 523187. నం.9) శ్రీ గద్దం శ్రీనివాస రావు తండ్రి శ్రీ రాములు, డి.నం.6-66, కొత్తపాలెం, చల్లారెడ్డి పాలెం, వేటపాలెం మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్- 523187.నం.10) శ్రీ వాకా వెంకటేశ్వర్లు, తండ్రి పెద వెంకటేశ్వర్లు, డి.నం.1-93, బచ్చులవారిపాలెం, పుల్లరివారి పాలెం, వేటపాలెం మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523187 వారి నుండి **9.07.2024** నుండి చార్జి చేయబడే తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు, ఏమేని ఇతర బకాయితో కలిపి **08.07.2024 నాటికి రూ.4,17,50,483/-** **(రూపాయలు నాలుగు కోట్ల పదిహేడు లక్షల యాభై వేల నాలుగు వందల ఎనభై మూడు మాత్రమే)**లను రాబట్టుకొనుటకు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూలు 8(6) & 9 క్రింద, SARFAESI చట్టం 2002 క్రింద **సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్**కు తనఖాపెట్టిన దిగువ ఆస్తి 7 ఆస్తులు బ్యాంక్ అధీకృత అధికారిచే రీ-టెండరు-సహిత-బహిరంగ వేలంలో విక్రయించబడును.

మా బ్యాంక్‌కు తనఖా పెట్టబడిన స్థిరాస్తులు

షెడ్యూలు-బి : (శ్రీ గొల్లప్రోలు కృష్ణ, తండ్రి శ్రీ రాములుకు చెందిన ఆస్తి)
ప్రకాశం జిల్లా, ఒంగోలు సబ్ జిల్లా, కొత్తపట్నం మండలం, పాదర్తి గ్రామపంచాయతీ మరియు గ్రామ సర్వే నం.786/6, పాదర్తి, ఎ.4.40 సెంట్ల విస్తీర్ణం కలిగిన భూమి మరియు దానిలో "కైలాస్ హేచెరీ" అనే పేరు మరియు శైలిలో ఉన్న హేచరీ. సరిహద్దులు: తూర్పు: పెరివలి బ్రిజేంద్ర ప్రసాద్ వ్యవసాయ భూమి, దక్షిణం: సిద్దాల నాగమ్మ వ్యవసాయ భూమి, పశ్చిమం: డొంక, ఉత్తరం: షేక్ మాలిక్ బాషా, షేక్ కాలేశా విక్రయించిన వ్యవసాయ భూమి.

రిజర్వు ధర: రూ. 3,60,00,000/-
(రూపాయలు మూడు కోట్ల అరవై లక్షలు మాత్రమే)

రీ-వేలం వివరాలు	
రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీ :	ప్రదేశం
10-09-2024	**సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, ఒంగోలు శాఖ,** నం.37-1-167(55), గ్రౌండ్ ఫ్లోర్, వాసు ప్లాజా, కర్నూల్ రోడ్, ఒంగోలు, ప్రకాశం, ఆంధ్రప్రదేశ్-523002. టెలిఫోన్ నం.08592-282912, సెల్ నం.9347078104

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం నియమ నిబంధనలు :
1. కాగోరు బిడ్డర్లు వేలంలో స్వయంగా పాల్గొనవలెను మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అందుకు సంబంధించి అతను/ఆమె కొరకే అతను/ఆమె బిడ్డింగ్ వేస్తున్నట్లు వ్రాతపూర్వక ప్రకటన ఇవ్వవలసి ఉంటుంది. 2. కాగోరు బిడ్డర్లు మేనేజర్, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, ఒంగోలు శాఖ, నం.37-1-167(55), గ్రౌండ్ ఫ్లోర్, వాసు ప్లాజా, కర్నూల్ రోడ్, ఒంగోలు, ప్రకాశం, ఆంధ్రప్రదేశ్-523002 వారి నుండి టెండరు ఫారాలను పొందవచ్చును. 3. కాగోరు బిడ్డర్లు వారి బిడ్డను "సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్" పేరున రిజర్వు ధరలో 10 శాతం బయానా కొరకు తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ / పే ఆర్డర్ రూపంలో ఉన్నదానితోపాటుగా ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.12.00 గం.కు లేదా అలోగా అధీకృత అధికారి, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ వారి చిరునామాకు సీలు ఎవలప్‌లో నిర్దిష్టపరిచిన టెండరు ఫారంలో మాత్రమే వారి బిడ్డను దాఖలు చేయవలెను. 4. ఆస్తి తనిఖీ మరియు ఇతర వివరాల కొరకు కాగోరు కొనుగోలుదారు టెలిఫోన్ నం.08592-282912, సెల్ నం.9347078104లను సంప్రదించవచ్చును. 5. ఆస్తి / ఆస్తులు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా" మరియు "ఎక్కడ ఏది ఉన్నదో అది" ప్రాతిపదికన విక్రయించబడతాయి. 6. ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.01.00 గం.కు కాగోరు బిడ్డర్ల సమక్షంలో సీల్ టెండర్లు తెరవబడతాయి. [illegible] 7. గెలుపొందిన బిడ్డరు అమ్మకం పూర్తయిన వెంటనే అమ్మకం మొత్తంలో 25% (చెల్లించిన బయానా కలిపి) చెల్లించాలి మరియు మిగిలిన 75% మొత్తమును అమ్మకం నిర్ధారణ తేదీ నుండి 15 రోజులలోగా చెల్లించాలి. [illegible] 8. [illegible] 9. [illegible] 10. [illegible] TDS, GST గెలుపొందిన బిడ్డరే చెల్లించాలి. 11. ఎటువంటి కారణం తెలియజేయకుండా బిడ్డను అంగీకరించు లేదా తిరస్కరించు లేదా అమ్మకాన్ని వాయిదా వేయు లేదా రద్దు చేయు అన్ని అధికారాలు అధీకృత అధికారి కలిగి ఉన్నారు.

ప్రదేశం : కుంబకోణం, తేదీ : 11.07.2024 — అధీకృత అధికారి

నమోదిత కార్యాలయం: 149, T.S.R. (Big) స్ట్రీట్, కుంబకోణం, తంజావూరు జిల్లా, తమిళనాడు-612001, CIN - L65110TN1904PLC001287, టెలిఫోన్ నం.0435-2402322, ఫ్యాక్స్:0435-2431746, వెబ్‌సైట్:www.cityunionbank.com

గ్రామ సీమల అభివృద్ధికి సభలు దోహదం

● సభలో ఎమ్మెల్యే ఆనందబాబు



వేమూరులో గ్రామ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆనందబాబు

వేమూరు, ఆగస్టు 23 : గ్రామ సీమల అభివృద్ధికి గ్రామ సభలు ఎంతగానో దోహదపడతాయని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అన్నారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన గ్రామ సభకు సర్పంచ్ శ్రీలక్ష్మీ తిరుపతమ్మ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆనందబాబు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో అభివృద్ధి జరగకుండా బిల్లులు పెట్టుకుని రాష్ట్రాన్ని దోచేశారని విమర్శించారు. వాటిపై పూర్తి స్థాయిలో ఎంక్వైరీ నిర్వహిస్తామన్నారు. జగన్ సూచనల మేరకు ఉపాధీ నిధులను దొంగ మచ్చర్లతో కోట్లు దోచుకున్నారన్నారు. ఈ సందర్భంగా అనేక మంది తమ సమస్యలపై అర్జీలను ఆనంద్‌బాబుకు సమర్పించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయ కర్త ఊసా రాజేష్, ఇన్‌చార్జి ఎంపీడీవో శేఖర్, పశు సంవర్థకశాఖ సహాయ సంచాలకులు డాక్టర్ జనార్ధన్‌రావు, ఎపీవో సత్యకృష్ణ, తహసీల్దార్ సుశీల, ఎంఈవో రోస్ ల్యాండ్, ఇతర శాఖలకు చెందిన పలువురు అధికారులు, ఉద్యోగులు, గ్రామ ప్రజలు హాజరయ్యారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినులు కోలాట భజన ప్రదర్శన నిర్వహించగా ఆనందబాబు వారిని అభినందించారు.

● బాపట్ల, ఆగస్టు 23 : స్వర్ణ గ్రామాలుగా తీర్చిదిద్దటమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అన్నారు. బాపట్ల మండలం కంకటపాలెం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ చెక్‌పవర్ ఉన్న ఏకైక నాయకుడు సర్పంచ్ అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం సర్పంచ్‌లను కేవలం ఉత్సవ విగ్రహాలుగా చూపించిందన్నారు. సంపద సృష్టించి అభివృద్ధి చేయటం చంద్రబాబునాయుడుకే సాధ్యమన్నారు. ఉపాధిహామీ పథకం ద్వారా రూ.4,500 కోట్ల నిధులతో 87 రకాల పనులకు ఆమోదం తెలపటం జరిగిందన్నారు. 9 కోట్ల పనిదినాలు 54 లక్షల కుటుంబాలకు ఉపాధి కల్పన జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

● బాపట్ల మండలం పడమర బాపట్ల పంచాయతీలో నిర్వహించిన గ్రామసభ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్‌లను తొలిగించాలంటూ పంచాయతీలోని ప్రజలు పంచాయతీ అధికారులకు తెలియజేశారు. వివరాలలోకి వెళితే పడమర బాపట్ల పంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ దొంతిబోయన శ్రీనివాసరెడ్డి గతంలో పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పనులు చేపట్టలేదని పంచాయతీలోని ప్రజలు శుక్రవారం నిర్వహించిన గ్రామసభలో తెలియజేశారు. బాపట్ల తహసీల్దార్ శ్రీదేవి, పంచాయతీ సెక్రటరి రవికుమార్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

● పిట్టలవానిపాలెం, ఆగస్టు 23 : మండలంలోని చందోలు గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామసర్పంచ్ గౌరిదేవి విజయకుమారి అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. గ్రామ సభ ప్రత్యేకాధికారి ప్రసన్నకుమార్ మాట్లాడుతూ గ్రామపంచాయతీల బలోపేతంతోపాటు ఉపాధి హామీ పథకం కూలీలకు పని కల్పించేందుకు వ్యవసాయ తరుణంలో పంటకాల్వల పూడికలు, గ్రామాలలో సీసీ రోడ్ల నిర్మాణం, కల్వర్టులు తదితర పనులు నిర్వహించేందుకు ఈ గ్రామసభలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ షేక్ బాజి, సచివాలయ కార్యదర్శి బి.వీరేంద్రబాబు, ఉప సర్పంచ్ చేబ్రోలు వీరయ్య, పంచాయతీ రాజ్ ఏఈ ప్రసన్నకుమార్, ఉపాధి హామీ పథకం అధికారి ఎం.వెంకట రమేష్, చందోలు గ్రామపంచాయతీ కార్యదర్శి కేవీఆర్ శేషగిరిరావు, పంచాయతీ సచివాలయ ఉద్యోగులు, జనసేన, టీడీపీ, బీజేపీ కూటమి నాయకులు, మండల జనసేన అధ్యక్షుడు మహ్మద్ హుస్సేన్, మండల మైనార్టీ నాయకులు షేక్ మీరా, తదితరులు పాల్గొన్నారు.

అలాగే మండలంలోని పిట్టలవానిపాలెం, మంతెనవారిపాలెం, జిఎస్ పాలెం, ఖాజీపాలెం, పోతనకట్టవారిపాలెం, అల్లూరు, అలకాపురం, కొత్తపాలెం, పిట్టువారిపాలెం, సంగుపాలెం, కోడూరు, భవనంవారిపాలెం, కోమలిగ్రామపంచాయతీలలో గ్రామపంచాయతీ సర్పంచ్‌ల ఆధ్వర్యంలో గ్రామసభలు జరిగాయి. కార్యక్రమంలో ఆయాశాఖల అధికారులు, తహసీల్దార్ పి.మెహర్‌కుమార్, ఎంపీడీవో భవనం మారుతీశేషమాంబ, ఈవోపీఆర్డీ కె.పద్మజ, విద్యాశాఖాధికారులు-1,2 ఉయ్యూరి వెంకటేశ్వరరావు, కె.రాజారత్నం, కె.భాగ్యరాజు, సుబాషిణి, ఆయా గ్రామపార్టీ సర్పంచ్‌లు, కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు, ఎంపీటీసీ పాల్గొన్నారు.

● అమృతలూరు, ఆగస్టు 23 : అమృతలూరు గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుదామని బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ అన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం గ్రామ సభకు శుక్రవారం ఆయన హాజరయ్యారు. సర్పంచ్ దేవరకొండ రాము అధ్యక్షతన జరిగిన సభలో ఎంపీ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ప్రజలకు సరైన రోడ్లు, రైతులకు సదుపాయాలు, అభివృద్ధి లేక ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారన్నారు. త్వరలోనే మహిళలకు 3 ఉచిత సిలిండర్లు అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో బాపట్ల ఆర్డీవో రవీందర్, హౌసింగ్ పీడీ జెవిఎస్‌ఆర్‌కెవి ప్రసాద్, తహసీల్దార్ నెహ్రూబాబు, ఎంపీడీవో మహ బూబ్ సుభాని, ఉప సర్పంచ్ వీరగంధం లక్ష్మీభార్గవి, వార్డు సభ్యులు పాల్గొన్నారు. బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ స్థానిక టీడీపీ నాయకులు పూలమాలలు, శాలువాతో సత్కరించారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో క్రొత్తపల్లి రవీంద్రబాబు, శరణుగిరి, నార్ల శ్రీనివాసరావు, పాములపాటి వెంకటసుబ్బారావు, ఐమళ్ళ ప్రమోద్, అచ్చన వెంకటేశ్వరరావు, మాద్యూస్, అమర్తలూరి ప్రభాకరరావు, మొవ్వ శ్రీనివాసరావు, బెనర్జీ, జనసేన నాయకుడు గొప్పరాజు కోటేశ్వరరావు, తదితరలు పాల్గొన్నారు.

● భట్టిప్రోలు (కొల్లూరు), ఆగస్టు 23 : గ్రామాలను స్వయంశక్తి కేంద్రాలుగా మార్చుకోవాలని గ్రామ సభలో అధికారులు పేర్కొన్నారు. శుక్రవారం కొల్లూరు, భట్టిప్రోలు మండల గ్రామాల్లో మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించి ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించారు. మండల గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులు గ్రామ సభల ద్వారా ఆమోదించుకుని గ్రామాభివృద్ధి సాధించాలన్నారు. గ్రామ సభల్లో అధికారు లు దరఖాస్తులు స్వీకరించారు. కొల్లూరు, భట్టిప్రోలు మండల గ్రామా ల్లో నిర్వహించిన గ్రామ సభలను మండల ప్రత్యేక అధికారులు డాక్టర్ ఎం.హనుమంతరావు, పిచ్చిరెడ్డి, తహసీల్దార్‌లు శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, ఎంపీడీవోలు చంద్రశేఖరరావు, ఐ.సత్యనారాయణరావు, సర్పంచ్ విజయలక్ష్మి, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, ఉపసర్పంచ్ ధూళిపూడి కృష్ణ, పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

● చెరుకుపల్లి, ఆగస్టు 23 : గ్రామాలలోని జాబ్‌కార్డుదారులకు పనిదినాలతో పాటు వేతనాలను పెంచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుందని తహసీల్దార్ సీహెచ్ పద్మావతి అన్నారు. శుక్రవారం గ్రామాలలో నిర్వహించిన మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ గ్రామసభలలో ఆమె పాల్గొని ప్రసంగించారు. మండలంలోని 16 పంచాయతీలలో ఎన్ఆర్‌జీఎస్ గ్రామసభలను నిర్వహించారు. కార్యక్రమాల్లో పంచాయతీ సర్పంచ్‌లు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

● కర్లపాలెం, ఆగస్టు 23 : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం నిధులతో ఇతర పనులు చేపట్టరాదని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు జేబీ శ్రీధర్ కోరారు. కర్లపాలెం గ్రామపంచాయతీ వద్ద శుక్రవారం జరిగిన గ్రామసభలో వినతిపత్రం అందజేసి వివరించారు. గ్రామసభలో కొన్ని నిర్దిష్టమైన పనులు ఎంపిక చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మామిడి బత్తుల అశోక్, పి.రామాంజనేయులు, శ్రీనివాసరావు, సింహాద్రి పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్యసేవలే ప్రభుత్వ లక్ష్యం

● మంత్రి అనగాని సత్యప్రసాద్

● 30 పడకల వైద్యశాలకు శంకుస్థాపన

నగరం, ఆగస్టు 23 : పేద ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించటమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని రెవెన్యూశాఖామంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. నగరం మండలం ధూళిపూడి గ్రామంలో రూ.6 కోట్ల నిధులతో 30 పడకల ప్రభుత్వ వైద్యశాలకు శుక్రవారం శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంవత్సర కాలంలో వైద్యశాలను నిర్మించి ప్రజలకు వైద్యసేవలు అందించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. కలెక్టర్ మురళి మాట్లాడుతూ ఆసుపత్రి నిర్మాణానికి రూ.6 కోట్ల నిధులు కేటాయించామని, పేద ప్రజలకు వైద్యసేవలు అందించేందుకు దోహదపడుతుందన్నారు. ఎంపీ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ మంత్రి అనగాని ప్రత్యేక దృష్టి సారించి కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి ధూళిపూడిలో 30 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయటం ఈ ప్రాంత ప్రజలకు ఒక వరం అన్నారు. వైద్యశాల పూర్తయితే 8 మంది డాక్టర్లతో 31 మంది సిబ్బందితో వైద్యసేవలు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో హేలా షారోన్, డీఎంఅండ్‌హెచ్‌వో విజయ, మాజీ ఎంపీపీ విచారపు వీరయ్య, మాజీ జడ్పీటీసీ మేకా వెంకట శివరామకృష్ణ, సంగం డెయిరీ డైరెక్టర్ ఎస్‌వీకే ప్రసాద్, జడ్పీటీసీ మాన్యం నాగమణి, టీడీపీ నాయకులు పంతాని మరళీధరరావు, పీవీ చింతారావు, గూడపాటి శ్రీనివాసరావు, పూషడపు కుమారస్వామి, తాతా ఏడుకొండలు, నిజాంపట్నం జడ్పీటీసీ నర్రా సుబ్బయ్య, వైవీఎస్ ప్రసాద్ పాల్గొన్నారు.



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి అనగాని, ఎంపీ కృష్ణప్రసాద్, కలెక్టర్ వెంకటమురళి

డ్రాప్‌అవుట్స్‌ను నివారించటానికి కృషి చేయాలి : కలెక్టర్

బాపట్ల, ఆగస్టు 23 : డ్రాప్ అవుట్స్‌ను నివారించటానికి విద్యార్థులను ఓపెన్ స్కూల్ సొసైటీలో చేర్పించాలని కలెక్టర్ జె.వెంకటమురళీ తెలిపారు. ఓపెన్ స్కూల్ సొసైటీలో 10వ తరగతి, ఇంటర్మీడియట్ ప్రవేశాలపై కలెక్టర్ శుక్రవారం వీక్షణా సమావేశం నిర్వహించారు. జిల్లాలో 33 కేంద్రాలు ఉండగా ఒక్కొక్క కేంద్రంలో 10వ తరగతికి 30 సీట్లు, ఇంటర్మీడియట్‌కు 40సీట్లు వరకు ఉన్నాయని వివరించారు. అదనపు ఎస్పీ టీపీ విఠలేశ్వర్, డీఈవో నారాయణ, అధికారులు పాల్గొన్నారు. తాగునీటి చెరువులన్నీ పశ్చిమకృష్ణా డెల్టా నుంచి విడుదలైన నీటితో పూర్తిగా నింపాలని కలెక్టర్ ఆదేశించారు. జలవనరులు, మురుగునీటి కాల్వల నిర్వాహణపై కలెక్టర్ సమావేశం నిర్వహించారు. కృష్ణా డెల్టా నుంచి 800 క్యూసెక్కుల నీరు తగ్గకుండా విడుదల చేయాలన్నారు. 20 రోజులలో భవనాసి చెరువును నీటితో నింపాలన్నారు. ఇరిగేషన్ ఎస్ఇ ఉమామహేశ్వరరావు, ఇఇలు, డీఈలు పాల్గొన్నారు.

ఉచిత ఇసుక విధానంలో సమస్యలు లేకుండా చూడాలి

బాపట్ల,ఆగస్టు 23 : ఉచిత ఇసుక విధానంలో ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని మైన్స్ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరి ముఖేష్‌కుమార్ మీనా తెలిపారు. ఉచిత ఇసుక విధానంపై అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్‌లతో ఆయన శుక్రవారం వీక్షణా సమావేశం నిర్వహించారు. ఇసుక లభ్యత వినియోగంపై ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి నివేదిక పంపాలని ఆయన సూచించారు. సమావేశంలో కలెక్టర్ జె.వెంకటమురళీ, మైన్స్ ఏడి రాజేష్‌పాల్గొన్నారు.

ఆహారవిజ్ఞాన సాంకేతిక కళాశాల అసోసియేట్ డీన్‌గా సర్దార్‌బేగ్

బాపట్ల, ఆగస్టు 23 : పట్టణంలోని డాక్టర్ ఎన్టీఆర్ ఆహారవిజ్ఞాన శాస్త్రసాంకేతిక కళాశాల అసోసియేట్‌డీన్‌గా డాక్టర్ ఎం.సర్దార్‌బేగ్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇదే కళాశాలలో గతంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా బాధ్యతలు నిర్వహించి పులివెందుల ఆహారవిజ్ఞాన శాస్త్రసాంకేతిక కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా, అసోసియేట్‌డీన్‌గా పని చేసి బదిలీపై బాపట్ల వచ్చారు. సర్దార్‌బేగ్‌ను బోధన, బోధనేతర సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు.

ఏరియావైద్యశాలలోని రోగులకు పండ్లు పంపిణీ

బాపట్ల,ఆగస్టు 23 : అబ్దుల్‌కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏరియావైద్యశాలలోని రోగులకు శుక్రవారం పండ్లు పంపిణీ చేశారు. ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ సతీమణి శిరీష పుట్టిన రోజు సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ సిద్దార్ద, ఫౌండేషన్ సభ్యులు పాల్గొని పండ్లు పంపిణీ చేశారు.

విధులు బహిష్కరించిన న్యాయవాదులు

బాపట్ల, ఆగస్టు 23 : కోల్‌కత్తాలోని వైద్యశాలలో జూనియర్ వైద్యురాలిపై అత్యాచార ఘటనకు నిరసన తెలియజేస్తూ శుక్రవారం బాపట్ల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు విన్నకోట సత్యప్రసాద్‌తో కలిసి కోర్టు ప్రధాన ద్వారం ఎదుట ధర్నా చేశారు. న్యాయవాదులు జెడ్ బాషా, ఆర్.వెంకటేశ్వర్లు, డి.శ్రీరామమూర్తి, సి.ప్రేమచంద్, కంచర్ల అవినాష్, వై.నరేష్, భీమా లీలాకృష్ణ, డి.ఫిలిప్, చలపతిరావు, గ్రంధి సాంబశివరావు, కె.రవిబాబు, జాకబ్, సతీష్‌రాజా, కోర్నేలియా, కత్తి నాగలక్ష్మి, నాగమోహిని తదితరులు పాల్గొన్నారు.

● రేపల్లె, ఆగస్టు 23 : కలకత్తాలో వైద్య విద్యార్థినిపై హత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలంటూ సీఐటీయూ బాపట్ల జిల్లా అధ్యక్షుడు సిహెచ్ మణిలాల్ అన్నారు. జూనియర్ డాక్టర్‌పై హత్యాచారం నిరసిస్తూ సీఐటీయూ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన ప్రదర్శన, తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలు కె.ఝాన్సీ, యూనియన్ నాయకులు, సీఐటీయూ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

● చెరుకుపల్లి, ఆగస్టు 23 : కలకత్తాలో వైద్య విద్యార్థినీపై జరిగిన హత్యాచారానికి నిరసనగా శుక్రవారం గుళ్ళపల్లి జడ్‌పీ పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు మౌన ప్రదర్శన కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయరాలు పి.కవిత, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

గృహనిర్మాణాలు వేగవంతం చేయాలి : కమిషనర్

బాపట్ల,ఆగస్టు 23 :పట్టణంలోని లబ్ధిదారులంతా గృహనిర్మాణాలు పూర్తి చేసేవిధంగా అధికారులు, సిబ్బంది చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ వి.నిర్మల్‌కుమార్ తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం హౌసింగ్ సిబ్బంది, ఆర్పీలతో సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో హౌసింగ్ డీఈ కె.శ్రీనివాసరావు, ఏఈ కె.సాహితి, మెప్మా సీఎంవో డి.హనుమానాయక్ పాల్గొన్నారు.

లింగనిర్ధారణ చట్టం గురించి అవగాహన కల్పించాలి : ఆర్డీవో

బాపట్ల,ఆగస్టు 23 : లింగనిర్ధారణ చట్టం గురించి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని ఆర్డీవో గంధం రవీందర్ తెలిపారు. బాపట్ల డివిజన్ పరిధిలోని స్కాన్‌సెంటర్‌ల నిర్వాహకులతో శుక్రవారం ఆయన సమావేశం నిర్వహించారు. సమావేశంలో డాక్టర్ బి.బ్రహ్మం, డాక్టర్ శాంతి వైష్ణవి, డాక్టర్ సౌజన్య, డాక్టర్ శ్రీకాంత్, మరియమ్మ, అరుణ, రేజ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్రదించండి 99854 11227 99854 02292

అబ్దుల్ కలాం ఆశయాలను పుణికిపుచ్చుకోవాలి

● కలాం విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి అనగాని, ఎంపీ కృష్ణ ప్రసాద్



సభలో మాట్లాడుతున్న మంత్రి అనగాని సత్యప్రసాద్

రేపల్లె, ఆగస్టు 23 : దివంగత మాజీ రాష్ట్రపతి, శాస్త్రవేత్త ఏపీజే అబ్దుల్ కలాం ఆశయాలను నేటితరం పుణికిపుచ్చుకుని ఆయన ఆదర్శాలకు అనుగుణంగా ముందుకు వెళ్ళాలని రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. నిజాంపట్నం రోడ్డు చినమసీదు రోడ్డులో ఏర్పాటు చేసిన అబ్దుల్‌కలాం విగ్రహాన్ని మంత్రి అనగాని సత్యప్రసాద్, ఎంపీ కృష్ణప్రసాద్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నవయసు నుంచి ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని దేశం గుర్తించేలా ఎదిగిన వ్యక్తి అబ్దుల్‌కలాం అన్నారు. బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ మాట్లాడుతూ యువత అబ్దుల్‌కలాం ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈద్గా ప్రెసిడెంట్ షేక్ జమీర్, ముస్లిం మైనార్టీ నాయకుడు కరిముల్లా, డొక్కుబుజ్జి, బాజీ, షేక్ మొహీద్దీన్, టీడీపీ నాయకులు పంతాని మురళీధరరావు, గూడపాటి శ్రీనివాసరావు, తాతా ఏడుకొండలు, కేసన రామకృష్ణ, షేక్ ఖాదర్‌బాషా, షేక్ మొబీన్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులకు మంత్రి అనగాని చురకలు

రేపల్లె, ఆగస్టు 23 : ఆర్టీసీ డిపోలో బస్సుల ప్రారంభోత్సవానికి డ్వాక్రా, యానిమేటర్లు, అంగన్‌వాడీలు, ఆశా వర్కర్లను తీసుకురావటం సరైన పద్ధతికాదని, ఇలాంటి పనులు ఇక ఎప్పుడు చేయరాదని మంత్రి అనగాని సత్యప్రసాద్ సూచించారు. స్థానిక ఆర్టీసీ డిపోలో ఇంద్ర ఏసీ బస్సులను ఆయన ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ సభలు, సమావేశాలు నిర్వహించేటప్పుడు ఆయా శాఖల అధికారులకు దానికి సంబంధించిన ప్రజలు, నాయకులు రావాలే తప్పా మహిళలను ఎవరిని ఇబ్బంది పెట్టవద్దని అధికారులకు చురకలు వేశారు. ఇలాంటి అంశాలు పునరావృతమైతే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

ఆర్టీసీ డిపోలో మెకానిక్‌గా పని చేస్తున్న వాకా వెంకటనారాయణ కుమారుడు వాకా చరణ్‌బాబు పుట్టినరోజు సందర్భంగా అన్న క్యాంటిన్‌కు రూ.5 వేల విరాళాన్ని మంత్రి అనగానికి అందజేశారు. ఆర్టీసీ డిపోలో మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు అంగన్‌వాడీలు, ఆశావర్కర్లు, యానిమేటర్లు తమ సమస్యలను పరిష్కరించాలంటూ వినతిపత్రాలను అందజేశారు. గత ప్రభుత్వ హయాంలో జగన్మోహన్‌రెడ్డి జీతాలు పెంచుతామని ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదని, ఎన్ని రోజులు పోరాడినా పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. ప్రభుత్వం సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

వైభవంగా రత్నగర్భ గణపతి ఆలయ వార్షికోత్సవం

వేమూరు, ఆగస్టు 23 : జంపనిలో ఉన్న శ్రీ రత్నగర్భ గణపతి ఆలయ తృతీయ వార్షికోత్సవాన్ని శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఆగమ పండితులు మామిళ్ళపల్లి వెంకట సుబ్బరాయశర్మ పంచామృత అభిషేకం నిర్వహించారు. ప్రధాన పూజా కర్తలుగా మన్నె వెంకట సుబ్బారావు, పెరుమాళ్ళ యోగి రాములు, సొంటి రామకృష్ణ, దంపతులు పాల్గొన్నారు. అన్నదానం నిర్వహించారు.

ప్రభుత్వ రాయితీలకు అనర్హులం అంటున్నారు

● ఎమ్మెల్యేకు సమస్యలు విన్నవించుకున్న అంగన్‌వాడీలు

వేమూరు, ఆగస్టు 23 : అంగన్‌వాడీ కేంద్రాల్లో పని చేసే టీచర్లు, ఆయాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించకుండానే జగన్ ప్రభుత్వం రాయితీలను తమకు దూరం చేసిందని పలువురు అంగన్‌వాడీలు వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు ముందు ఆవేదన వ్యక్తపరిచారు. వేమూరుకు శుక్రవారం విచ్చేసిన ఆనందబాబును కలసిన వారంతా ప్రభుత్వం తమకు గౌరవ వేతనం ఇస్తోందని, టీచర్లకు రూ.11,500, ఆయాలకు రూ.7వేలు ఇస్తున్నారు పనిచేసే వారిలో ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వం ద్వారా లభించే రాయితీలను ఇచ్చేందుకు తమకు అర్హత లేదని ఇవ్వటం లేదన్నారు. స్పందించిన ఎమ్మెల్యే ఆనందబాబు అంగన్‌వాడీల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించే దిశగా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఇసుక రవాణాకు అనుమతి ఇవ్వాలని ఆందోళన

భట్టిప్రోలు (కొల్లూరు), ఆగస్టు 23 : ఎడ్ల బండిపై ఇసుక రవాణాకు అనుమతి ఇవ్వాలంటూ యజమానులు ఆందోళన చేశారు. శుక్రవారం తెల్లవారుజామున మండల పరిధిలోని పెదలంక కాకులడొంక వద్ద కృష్ణానదిలో ఇసుక తవ్వకాలు చేసి ఎడ్ల బండ్లపై నింపుకునేందుకు భట్టిప్రోలుకు చెందిన కొందరు వెళ్లగా అక్కడ కాపలాగా ఉన్న గ్రామ రెవెన్యూ అధికారి ఇసుక తవ్వకాలకు అనుమతి లేదంటూ ఎడ్ల బండ్లను తిప్పి పంపించి వేశారు. దీంతో ఎడ్లబండ్లతో భట్టిప్రోలు చేరుకుని తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎడ్లబండ్లను రోడ్డుపై ఉంచి ఆందోళనకు దిగారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా కార్యాలయం వద్దకు వెళ్లి ఆందోళన చేస్తున్న ఎడ్లబండ్ల యజమానులతో చర్చించి ఇది సరైన పద్ధతి కాదని, తహసీల్దార్ వచ్చిన వెంటనే ఈ విషయంపై చర్చిద్దామని చెప్పడంతో యజమానులు ఆందోళన విరమించారు. అనంతరం కార్యాలయానికి వచ్చిన తహసీల్దార్ శ్రీనివాసరావుతో తమ ఎడ్ల బండ్లపై ఇసుక రవాణాకు అనుమతి ఇవ్వాలని కోరగా ఇసుక తవ్వకాలకు ఎటువంటి అనుమతి లేదని, కలెక్టర్‌కు వినతి పత్రం అందించాలని వారి ఉత్తర్వులు ఉంటే తమకు ఎటువంటి అభ్యంతరం లేదని అప్పటి వరకు ఇసుక తవ్వకాలు చేయకూడదంటూ వారిని పంపించి వేశారు.

ఏరియా వైద్యశాలను సందర్శించిన జాయింట్ డైరెక్టర్



వైద్యాధికారులతో సమావేశమైన డాక్టర్ జనార్ధన్

బాపట్ల, ఆగస్టు 23 : కుటుంబ సంక్షేమం జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జనార్ధన్ శుక్రవారం బాపట్ల ఏరియా వైద్యశాలను సందర్శించారు. జిల్లాలోని కుటుంబ సంక్షేమం, రాష్ట్రీకిషోర స్వాస్థ్య కార్యక్రమం అమలు తీరును పరిశీలించటానికి సందర్శించారు. అదేవిధంగా పీపీ యూనిట్, జిల్లా వైద్యఆరోగ్యశాఖ కార్యాలయంలోని స్టాటిస్టికల్ వింగ్‌ను, వెదుళ్ళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడ వైద్యసిబ్బందితో ఆర్‌కేఎస్‌కే, ఫ్యామిలి ప్లానింగ్ ప్రోగ్రామ్‌కు సంబంధించి సమీక్షలు నిర్వహించి రికార్డులు పరిశీలించారు. వైద్య సిబ్బందితో ప్రోగ్రామ్ గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రాష్ట్రీయ కిషోర స్వాస్థ్య కార్యక్రమం స్టేట్ నోడల్ ఆఫీసర్లు డాక్టర్ డి.కిరణ్, ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సిద్దార్థ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి లోకేశ్‌కు రామ్మోహనరావు కృతజ్ఞతలు

బాపట్ల, ఆగస్టు 23 : అడ్మిషన్స్ పూర్తయినప్పటికి విద్యార్థులు విద్యాసంవత్సరం నష్టపోకుండా ఫ్రీలాగింగ్ చేసి కాపాడినందుకు రాష్ట్ర విద్యాశాఖా మంత్రి నారా లోకేశ్‌కు బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ ఉపాధ్యక్షుడు దొప్పలపూడి రామ్మోహనరావు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి లోకేశ్‌ను శుక్రవారం కలిసి బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ తరుపున కృతజ్ఞతలు తెలియజేసి దీనివల్ల బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో నలుగురు విద్యార్థులకు మేలు జరుగుతుందన్నారు.

అథ్లెటిక్స్ పోటీలకు లిటిల్ ఏంజెల్స్ విద్యార్థి

బాపట్ల, ఆగస్టు 23 : రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు బాపట్ల లిటిల్ ఏంజెల్స్ హైస్కూల్ విద్యార్థి ఎంపికయ్యాడు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విద్యార్థి వై.సతీష్ 600 మీటర్ల పరుగుపందెంలో ప్రథమ స్థానంలో నిలిచాడు. దీంతో సతీష్‌ను రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక చేశారు. సెప్టెంబరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో ఉమ్మడి గుంటూరు జిల్లా తరుపున ప్రాతినిధ్యం వహిస్తారని స్కూల్ యాజమాన్యం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి సతీష్‌ను అభినందించారు.

విశ్రాంత తహసీల్దార్ నూనె వెంకటప్రసాద్ మృతి

బాపట్ల, ఆగస్టు 23 : పట్టణంలోని మహాత్మాగాంధీరోడ్డులో నివాసం ఉంటున్న విశ్రాంత తహసీల్దార్ నూనె వెంకట ప్రసాద్ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుమారుడు వెంకటసుధీర్ తెలిపారు. ఆయన అంత్యక్రియలు బాపట్లలో జరగనున్నట్లు చెప్పారు. పలువురు ప్రముఖులు, అధికారులు సంతాపం ప్రకటించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

పోలీసుల అదుపులో అంతర్‌రాష్ట్ర దొంగ

చీరాలటౌన్, ఆగస్టు 23 : చీరాల వన్‌టౌన్ పోలీసులకు అంతర్‌రాష్ట్ర నిందితుడు పట్టుబడ్డాడు. ఈఘటన శుక్రవారం రాత్రి చీరాల గంజిపాలెం రోడ్డులో చోటుచేసుకుంది. కర్నూలుకు చెందిన నిందితుడు అక్కడి పోలీసులకు దొరకకుండా సుమారుగా పది రోజుల నుంచి నంద్యాల, అనంతపురం ప్రాంతాల్లో తప్పించుకు తిరుగుతున్నాడు. ఈక్రమంలో అనంతపురంలో ఇతనికి ఇదే తరహాలో మరో వ్యక్తి పరిచమయ్యాడు. దీంతో ఇద్దరు కలిసి చీరాల్లో దొంగతనాలకు పాల్పడేందుకు వచ్చారు. రాత్రి సమయంలో ఓ ఆటో బాడుగకు మాట్లాడుకుని రామాపురం వైపు గంజిపాలెంలో నుంచి వెళుతున్నారు. ఈసమయంలో విధులు ముగించుకుని ఇంటికి వెళుతున్న ఐడీ పార్టీ పోలీస్ రఫూఫ్ కంటపడ్డారు. వీరిని వెంటనే అనుమానించిన కానిస్టేబుల్ వారిని ఆపి ఆరా తీశారు. అనుమానం కలిగి వీరి ఫొటోలు తీసి పోలీసులు రాష్ట్ర వాట్సప్ గ్రూప్‌లో పోస్ట్ చేశాడు. వెంటనే స్పందించిన కర్నూల్ పోలీసులు ఇతను వాంటెడ్ ముద్దాయి అంటూ రెస్పాండ్ అయ్యారు. దీంతో వారిద్దరిని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అలాగే కర్నూల్ పోలీసులకు అప్పగించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్రగాయాలు



తీవ్ర గాయాలతో క్షతగాత్రుడు

కారంచేడు(పర్చూరు), ఆగస్టు 23: ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొని ఒకరికి తీవ్రగాయాలయ్యాయి. ఈఘటన శుక్రవారం కారంచేడు - చీరాల రోడ్డులో చోటుచేసుకుంది. బాపట్ల మండలం కొనిజేటివారిపాలెంకు చెందిన సుబ్బారావు ద్విచక్ర వాహనంపై కారంచేడు నుండి చీరాల వెళుతున్నాడు. ఈక్రమంలో చీరాల నుంచి కారంచేడు వస్తున్న కారును ఢీకొనడంతో ప్రమాదం చోటుచేసుకుంది. ఈఘటనలో ద్విచక్ర వాహనంపై ఉన్న క్షతగాత్రుడు రోడ్డు మార్జిలో ఉన్న కాలువలో పడిపోయాడు. సమాచారం అందుకున్న కారంచేడు పోలీసులు హుటాహుటీన సంఘటనా స్థలానికి చేరుకొని 108 వాహనం ద్వారా క్షతగాత్రుణ్ణి చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం గుంటూరు తరలించారు.

'చిరస్మరణీయుడు టంగుటూరి'



ప్రకాశం విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

చీరాల, ఆగస్టు 23: ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు చిరస్మరణీయు డని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అన్నారు. ఆంధ్రకేసరి జయంతి సందర్భంగా శుక్ర వారం పేరాల బస్టాండ్ సెంటర్లోని ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలువేసి నివాళులర్పించారు.

అద్దంకిలో..



అద్దంకిలో ప్రకాశం పంతులు విగ్రహానికి నివాళులర్పిస్తున్న ప్రకాశం మిత్రమండలి సభ్యులు

అద్దంకిటౌన్, ఆగస్టు 23 : టంగుటూరి ప్రకాశం పంతులు ఆంధ్రకేసరి మాత్రమే కాదని భారత కేసరి అని రిటైర్డ్ ఆర్‌జేడీ డాక్టర్ యు. దేవపాలన అన్నారు. శుక్రవారం ప్రకాశం మిత్రమండలి ఆధ్వర్యంలో ప్రకాశం పంతులు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బంగ్లారోడ్డులోని ప్రకాశం పంతులు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీనివాస కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో ఎస్‌బీఐ డీజీఎం కేవీ మారుతీరావు మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో రాణించాలంటే క్రమశిక్షణ అత్యవసరమన్నారు. పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సందిరెడ్డి శ్రీనివాసరావు, గాడేపల్లి దివాకర్‌దత్తు, ఇలపావులూరి శేషతల్పసాయి, వీరవల్లి సుబ్బారావు(రుద్రయ్య), అన్నమనేని వెంకట్రావు, కె.అనీలకుమారసూరి, ఊటుకూరి రామకోటేశ్వరరావు, షేక్ మహమ్మద్ రఫీ, పాలపర్తి జ్యోతిష్మతి, భువనేశ్వరి పాల్గొన్నారు. మండలంలోని తిమ్మాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం గంగాధరరావు అధ్యక్షతన ప్రకాశం పంతులు జయంతి వేడుకలు నిర్వహించారు. చక్రాయపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఇన్‌చార్జి హెచ్‌ఎం కారుసాల వీరాంజనేయులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంఈవో-2 బి.సుధాకరరావు పాల్గొని ప్రకాశం పంతులు చిత్రపటానికి నివాళ్లర్పించారు. ఎన్టీఆర్ కాలనీలోని ఎంపీపీ స్కూల్‌లో హెచ్‌ఎం కోటా అంజమ్మ అధ్యక్షతన ప్రకాశం జయంతి వేడుకలు నిర్వహించారు.

చినగంజాంలో..

చినగంజాం, ఆగస్టు 23: కడవకుదురు జడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం కుర్రా రామారావు ఆధ్వర్యంలో టంగుటూరి చిత్రపటానికి ఎంఈవో-2 ఎన్.కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సైన్సు ఉపాధ్యాయులు హెలన్‌రూత్, పి.కవిత ఆధ్వర్యంలో అంతరిక్ష పరిశోధన దినోత్సవాన్ని నిర్వహించారు. చినగంజాం గ్రంథాలయంలో గ్రంథపాలకులు మోహనలక్ష్మీనరసింహాచార్యులు, కడవకుదురు, మున్నంవారిపాలెం, కొత్తపాలెం, పెదగంజాం బుక్ డిపాజిట్ సెంటర్ల నిర్వాహకులు ప్రకాశం పంతులు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

డ్వామా పీడీపై కొనసాగిన విచారణ



విచారణకు హాజరైన ఉద్యోగులు

ఒంగోలు(కలెక్టరేట్), ఆగస్టు 23 : జిల్లా నీటి యాజమాన్య సంస్థ(డ్వామా) పీడీ అర్జునరావు వ్యవహార శైలిపై జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ విచారణ చేశారు. కలెక్టరేట్‌లోని జేసీ చాంబర్‌లో శుక్రవారం సాయంత్రం ఈ విచారణ చేశారు. ఇటీవల క్షేత్రస్థాయిలో పనిచేసే ఉద్యోగులు, సిబ్బందిని విచారించిన జేసీ తాజాగా డ్వామా కార్యాలయంలో పనిచేసే వివిధ సెక్షన్ల అధికారులను విచారించారు. డ్వామా పీడీపై వస్తున్న ఆరోపణల గురించి జేసీ అడిగి తెలుసుకున్నట్లు సమాచారం. ఆయన బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి ఉద్యోగుల పట్ల ఏ విధంగా వ్యవహరిస్తారు, ఎలా మాట్లాడతారు తదితర అంశాలపై ఆరా తీసినట్లు సమాచారం.

గ్రామసభల కోలాహలం

పల్లె ప్రగతికి ప్రతిన

పంచాయతీరాజ్ పునర్జీం వైపు అడుగులు

ఉపాధి అనుసంధానంతో భారీగా పనులు

స్వర్ణ గ్రామాలే లక్ష్యం

సీఎస్‌పురంలో పాల్గొన్న మంత్రి డాక్టర్ స్వామి

ఇతర కీలక ప్రజాప్రతినిధులు భాగస్వామ్యం

పలు సమస్యలను ఏకరువు పెట్టిన ప్రజానీకం

జిల్లా వ్యాప్తంగా శుక్రవారం నిర్వహించిన గ్రామసభలు కోలాహలంగా జరిగాయి. గతంలో ఎన్నడూ లేనంత స్థాయిలో ప్రజలు ఆ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రధానంగా ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టే అవకాశం ఉన్న పనుల గుర్తింపు, గతంలో చేసిన వాటిపై సమీక్ష, తదుపరి చేయాల్సిన వర్క్‌ల ప్రాధాన్యతపై చర్చించి ప్రణాళికలు రూపొందించేలా సభలను నిర్వహించారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా గత ప్రభుత్వాలు గ్రామస్థాయిలో సభలు నిర్వహించేవి. కీలక ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు హాజరయ్యే వారు. అయితే ఈసారి అందుకు భిన్నంగా గ్రామసభలు సాగాయి. ఒకే రోజు జిల్లాలోని మొత్తం 727 గ్రామాల్లోనూ సభలు నిర్వహించారు. అయితే పలుచోట్ల వందల సంఖ్యలో ప్రజలు హాజరై పనులపై చర్చించడం విశేషం.



గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జనార్దన్

ఒంగోలు, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): గత వైసీపీ ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను సర్వనాశనం చేసింది. అందులోనూ అత్యంత ప్రధానమైన గ్రామ పంచాయతీలను నిర్వీర్యం చేసింది. దీనిని సరిదిద్ది ఆ వ్యవస్థకు పునరుజ్జీవం కల్పించే లక్ష్యంతో స్వర్ణ గ్రామాల పేరుతో ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు ప్రత్యేక దృష్టితో ఈ కార్యక్రమాన్ని చేపట్టి రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు అన్ని పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహణకు ఆదేశించారు. గ్రామీణ ప్రాంత వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించే పనులు, అలాగే గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం మెటీరియల్ కోటా కింద నిధుల సాధించడమే వాటి లక్ష్యం. వివిధ వర్గాల వారికి వ్యక్తిగతంగా కూడా లబ్ధి చేకూరేలా ఉపాధి హామీ పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. తద్వారా పల్లె ప్రగతికి ఉపకరించేలా కార్యక్రమాన్ని డిజైన్ చేశారు.

పనుల గుర్తింపు ప్రధానం

మండలం యూనిట్‌గా ఎంపీడీఓల పర్యవేక్షణలో అన్ని పంచాయతీల్లోనూ ఈ సభలను నిర్వహించగా సంబంధిత శాఖల సిబ్బంది, అధికారులు ప్రత్యక్షంగా పాల్గొన్నారు. మొత్తం 87 రకాల పనులను ప్రభుత్వం ఈ జాబితాలో ఉంచగా, ఆయా గ్రామాల్లో చేపట్టాల్సినవి గుర్తించారు. కనిగిరి నియోజకవర్గంలోని సీఎస్‌పురంలో జరిగిన సభలో రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ స్వామి, అక్కడి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, కలెక్టర్ తమీమ్ అన్సారియాలు పాల్గొన్నారు. బేస్తవారపేటలో నిర్వహించిన సభలో గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి పాల్గొనగా దరిమడుగు సభలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, ఒంగోలు మండలం యరజర్లలో జరిగిన సభలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, తొర్రగుడిపాడులో జరిగిన సభలో ఎస్‌ఎన్‌పాడు ఎమ్మెల్యే బీఎన్.విజయకుమార్‌లు పాల్గొన్నారు. అలాగే ఎర్రగొండపాలెంలో జరిగిన సభలో ఆ నియోజకవర్గ ఇన్‌చార్జి గుడూరి ఎరిక్షన్‌బాబు పాల్గొనగా పూరిమెట్ల, తూర్పుగంగవరం గ్రామసభల్లో టీడీపీ దర్శి ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పాల్గొన్నారు. అలాగే ఆయా గ్రామాల్లో స్థానిక సంస్థల ప్రతినిధులు, వివిధ స్థాయి నాయకులు హాజరుకాగా పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో సభలు ఏర్పాటు చేశారు.

సభలో సమస్యల ప్రస్తావన

గ్రామాల అభివృద్ధి లక్ష్యంతో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు వివరించి అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. ఇదిలాఉండగా గ్రామ సభలకు పెద్దసంఖ్యలో ప్రజలు కూడా పలు సమస్యలను అధికారులు, నాయకుల దృష్టికి తెచ్చారు. గ్రామ ఉమ్మడి సమస్యలు, అభివృద్ధి అంశాలతోపాటు వ్యక్తిగత సమస్యలను వివరించారు. ప్రధానంగా రోడ్లు, డ్రైన్లు, మరుగుదొడ్లు, తాగునీరు, ఇళ్లస్థలాలు వంటి అంశాలతోపాటు భూసమస్యలు, పెన్షన్లు ఇతర సమస్యలను సభల్లో అధికారుల దృష్టికి తీసుకురాగా వాటి పరిష్కారానికి వారు హామీ ఇచ్చారు. మొత్తం మీద చాలాకాలం తర్వాత గ్రామాల్లో ప్రజలతో ఉమ్మడిగా నిర్వహించిన ఈ సభలు కోలాహలంగా సాగాయి.

సమస్యల పరిష్కారం కోసమే గ్రామసభలు

దర్శి, ఆగస్టు 23 : ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు టీడీపీ కూటమి ప్రభుత్వం గ్రామసభలను నిర్వహిస్తుందని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ చెప్పారు. మండలంలోని కొత్తపల్లిలో శుక్రవారం జరిగిన గ్రామ సభలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాల అమలు కోసం అవసరమైన పనులను నిర్వహించేందుకు అధికారులకు అర్జీలు అందించాలన్నారు. ఎంపీడీవో కుసుమకుమారీ, సీడీపీవో భారతి పాల్గొన్నారు. మండలంలో అన్నీ పంచాయితీల్లో అధికారులు గ్రామ సభలు నిర్వహించి అర్జీలు స్వీకరించారు.



మాట్లాడుతున్న లక్ష్మి

కాలువ పూడిక తీత పనులను ప్రారంభించిన లక్ష్మి

తాళ్లూరు, ఆగస్టు 23 : రైతుల పంట పొలాలకు దోర్నపువాగు నీరు అందించే రజానగరం పంట కాలువ పూడికతీత పనులను నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావులు ప్రారంభించారు. విఠలాపురం వెళ్లే మార్గంలోని దోర్నపువాగు నుంచి రజానగరం పొలాలకు నీరు అందించేందుకు పంటకాలువ ఏర్పాటు చేశారు. ఆపంట కాలువ పూడికతో నిండి, చిల్లచెట్లతో నిండిపోయింది. దోర్నపువాగు ప్రవహిస్తే రజానగరం గ్రామ పొలాలకు నీరు వెళ్లే పరిస్థితి లేదు. గ్రామ మాజీ సర్పంచ్ ఖాశీం సైద్ కూడా పంటకాలువ దుస్థితి గురించి గతంలో వివరించారు. ఎంపీపీ తాటికొండ మండల పరిషత్ నిధుల్లో లక్షరూపాయలు మంజూరు చేశారు. ఆనిధులతో రజానగరం పంట కాలువ పూడిక తీత పనులు చేపట్టారు. మండల టీడీపీ అధ్యక్షులు బొమ్మిరెడ్డి ఓబుల్‌రెడ్డి, నేతలు షేక్ కాశీంసైద్, మానం రమేష్ బాబు, శాగం కొండారెడ్డి పాల్గొన్నారు.

అజరామరం.. ప్రకాశం

రాష్ట్ర అభివృద్ధి ఆయన కీలక పాత్ర

మంత్రి డాక్టర్ డీఎస్‌బీవీ స్వామి

ఆంధ్రకేసరికి నివాళులర్పించిన కలెక్టర్, ఎమ్మెల్యే



ప్రకాశం విగ్రహం వద్ద మంత్రి స్వామి, కలెక్టర్, ఎమ్మెల్యే, మేయర్

ఒంగోలు(కలెక్టరేట్), ఆగస్టు 23: అటు స్వాతంత్ర్య పోరాటంలోనూ, ఇటు రాష్ట్ర అభివృద్ధిలోనూ ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు పోషించిన పాత్ర అజరామరమని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డీఎస్‌బీవీ స్వామి అన్నారు. ప్రకాశం పంతులు 153వ జయంతి సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్‌లోని ప్రకాశం పంతులు విగ్రహానికి ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, కలెక్టర్ తమీమ్ అన్సారియాతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రకాశం పంతులు జీవితచరిత్రపై ఏర్పాటుచేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకించి ఆయన మునిమనుమడు సంతోష్ కుమార్‌ను సత్కరించారు. ఈ సందర్భంగా అక్కడ జరిగిన కార్యక్రమంలో మంత్రి స్వామి మాట్లాడుతూ ఆంధ్రకేసరి తను సంపాదించినదంతా దేశసేవ కోసమే వెచ్చించిన మహనీయుడని కొనియాడారు. స్వాతంత్ర్య పోరాటంలో క్విట్ ఇండియా ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం వంటి వాటిలో ప్రకాశం పంతులు పాత్ర ఎంతో ఉందని అన్నారు. ముఖ్యమంత్రిగా ప్రకాశం పంతులు ఎన్నో మంచిపనులు చేశారన్నారు. కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ బ్రిటీష్ పాలకుల తుపాకులకు ఎదురొడ్డి నిలిచిన ధైర్యశాలి ప్రకాశం పంతులు అని అన్నారు. లక్ష్య సాధనలో నేటి యువత ప్రకాశం పంతులు జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, ఒంగోలు ఆర్డీవో సుబ్బారెడ్డి, ఏఎస్పీ కే.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మంచినీటి చెరువులను నోటిఫైడ్ జాబితాలో చేర్చాలి



తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న డిప్యూటీ కలెక్టర్ రమేష్ నాయుడు

పర్చూరు, ఆగస్టు 23: పర్చూరు మంచినీటి చెరువులు నోటిఫైడ్ జాబితాలో లేకపోవటం వల్ల సాగర్ , కొమ్మమూరు కాలువల నుంచి నీటిని సరఫరా చేసుకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని పర్చూరు గ్రామానికి చెందిన డిప్యూటీ కలెక్టర్ కఠారి రమేష్ నాయుడు అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథ కానికి సంబంధించి ప్రజల భాగస్వామ్యంతో గ్రామ ప్రణాళికలు తయారు చేసే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాలయం ప్రాంగణంలో గ్రామసభ నిర్వహించారు. ఈకార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మల్లా అంజమ్మ అధ్యతన వహించారు. డిప్యూటీ కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రమైన పర్చూరు మంచినీటి చెరువులు నోటిఫైడ్ జాబితాలో లేకపోవటంతో ఏయేటి కాయేడు నీటికోసం తీవ్ర అవస్థలు పడాల్సి వస్తుందన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా పర్చూరు శ్మశాన వాటిక ప్రధాన రహదారికి ఇరువైపులా డ్రైనేజ్‌ను ఏర్పాటు చయటంతోపాటు రహదారిని అభివృద్ధి చేయాలన్నారు. ఇందుకుసంబంధించి గ్రామస్థులతో కలసి తహసీల్దార్ బ్రహ్మయ్య, పంచాయతీ కార్యదర్శి గౌస్‌లకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్థులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఎనిమిది మంది డీటీలకు అడ్‌హాక్ ప్రమోషన్లు

ఒంగోలు(కలెక్టరేట్),ఆగస్టు 23: జిల్లాలో పనిచేస్తున్న ఎనిమిది మంది డిప్యూటీ తహసీల్దార్లకు అడ్‌హాక్ ప్రమోషన్ కల్పిస్తూ కలెక్టర్ తమీమ్ అన్సారియా శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు. అడహక్ ఉద్యోగోన్నతి పొందిన డీటీలకు తహసీల్దార్లుగా పోస్టింగ్‌లు ఇచ్చారు. కలెక్టరేట్‌లోని పీఎస్‌వీపీ డీటీగా పనిచేస్తున్న పి.మురళీని కొండపి, మార్కాపురంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీగా పనిచేస్తున్న జి.ఆంజనేయులును టంగుటూరు తహసీల్దార్‌గా, పొదిలిలో రీసర్వే డీటీగా పనిచేస్తున్న కే.శాంతిని దోర్నాల, వెలిగండ్ల డీటీగా పనిచేస్తున్న సీహెచ్.నాగార్జునరెడ్డిని మార్కాపురం సబ్‌కలెక్టర్ కార్యాలయ కేఆర్‌సీసీ స్పెషల్ తహసీల్దార్‌గా, నెల్లూరు జిల్లా కందుకూరు తహసీల్దార్ ఆఫీసు డీటీ బి.జనార్దన్‌ను జరుగుమల్లి, మార్కాపురం తహసీల్దార్ కార్యాలయంలో ఎలక్షన్ డీటీగా పనిచేస్తున్న డి.భాగ్యలక్ష్మిని కొమరోలు, చీమకుర్తిలో డీటీగా పనిచేస్తున్న బి.సత్యసాయి శ్రీనివాసరావును కలెక్టరేట్‌లో సూపరింటెండెంట్‌గా, వైపాలెం ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీగా పనిచేస్తున్న ఎ.జితేంద్రకుమార్‌ను బేస్తవారపేట తహసీల్దార్‌గా నియమించారు. కలెక్టరేట్‌లో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న టి.రవిని సింగరాయకొండ తహసీల్దార్‌గా నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీచేశారు.

ఇద్దరు తహసీల్దార్లు బదిలీలు

జిల్లాలో పనిచేస్తున్న ఇద్దరు తహసీల్దార్లను బదిలీ చేస్తూ కలెక్టర్ తమీమ్ అన్సారియా శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు. దోర్నాల తహసీల్దార్‌గా పనిచేస్తున్న పి.బాలాజీ విశ్వనాథ్‌ను కనిగిరి ఆర్డీవో కార్యాలయ ఏఓగా, మార్కాపురం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో కేఆర్‌సీసీ స్పెషల్ తహసీల్దార్‌గా పనిచేస్తున్న కే.దాసును అర్ధవీడు తహసీల్దార్‌గా నియమించారు.


సీఎస్‌పురం అభివృద్ధికి రూ.4.50 కోట్ల నిధులు

గ్రామసభలో మంత్రి స్వామి

ప్రజల విన్నపం మేరకు వివిధ పనులకు తీర్మానం

పాల్గొన్న కలెక్టర్ తమీమ్‌అన్సారియా, ఎమ్మెల్యే ఉగ్ర

సీఎస్‌పురం(పామూరు), ఆగస్టు 23 : సీఎస్‌పురం గ్రామ సుందరీకరణ కోసం రూ.4.50 కోట్లు మంజూరు చేస్తామని రాష్ట్ర మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి చెప్పారు. సీఎస్‌పురం గ్రామంలో సర్పంచ్ పద్మావతి అధ్యక్షతన శుక్రవారం జరిగిన గ్రామసభలో మంత్రితోపాటు కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సభలో ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల భాగస్వామ్యంతో గ్రామసభలు ఏర్పాటు చేసిందన్నారు. సీఎస్‌పురం గ్రామాభివృద్ధికి మంజూరవుతున్న నిధులతో స్థానికులకు పనులు కల్పిస్తామని చెప్పారు. ఆ నిధులతో గ్రామసభలో తీర్మానించిన మేరకు సీసీ రోడ్లు, అవెన్యూ ప్లాంటేషన్, రైతు పొలాల్లో ఫాంపాండ్ నిర్మాణాలు, నీటి కుంటలు, ఇంకుడు గుంటల నిర్మాణాలు చేపడతామన్నారు. జిల్లా కలెక్టర్ తమీమ్‌అన్సారియా మాట్లాడుతూ జిల్లాలో 729 గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు జరుగుతున్నాయన్నారు. గ్రామసభల్లో తీర్మానించిన పనులకు నిధులు కేటాయించనున్నట్లు చెప్పారు. రెవెన్యూ సమస్యలు ఇక్కడే ఎక్కువగా వచ్చాయని, వాటి అవకతవకలపై ప్రత్యేక విచారణ చేపడతామని తెలిపారు. సదరం సర్టిఫికెట్లపై విచారణ చేస్తామని, ఉపాధ్యాయుల కొరత, సులభ కాంప్లెక్స్ నిర్మాణాలకు సహకరిస్తామని చెప్పారు. ప్రతి సోమవారం కనిగిరిలో ప్రత్యేకంగా మీ కోసం కార్యక్రమం నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం వివిధ సమస్యలపై ప్రజలు వినతిపత్రాలు అందజేశారు. విద్యార్థిని రమ్య మాట్లాడుతూ గ్రామానికి రోడ్డు, విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామస్థులు పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్ శ్రీరాం పద్మావతి, ఉప సర్పంచ్ నరసయ్య, డీపీవో ఉషారాణి, జిల్లా షీప్ సొసైటి చైర్మన్ తోడేటి గోపి, డ్వామా పీడీ అర్జునరావు, ఆర్డీవో పాలపర్తి జాన్‌ఇర్విన్, తహసీల్దార్ ఆంజనేయరెడ్డి, ఎంపీడీవో రామచంద్రరావు, ప్రత్యేకాధికారి విద్యాసాగర్, రిటైర్డు ఐఏఎస్ పిడుగు బాబురావు, ఏపీడీ రాజారావు, టీడీపీ మండల అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, మాజీ ఎంపీపీ అల్లురయ్య, బోయిళ్ల నారాయణరెడ్డి, పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి, మాలకొండయ్య, దొడ్డా వెంకటసుబ్బారెడ్డి, షేక్ అబ్దుల్లా, సీఐ భీమానాయక్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి స్వామి, పక్కన ఉగ్ర, కలెక్టర్ అన్సారియా

గ్రామ సర్వతోముఖాభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఉగ్ర

కనిగిరి ఆగస్టు 23 : మండలపరిధిలోని చాకిరాల గ్రామములో జరిగిన గ్రామసభలో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అంతేగాక పలు సమస్యలను ఆయనకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దంతులూరి ప్రకాశం, నాయకులు కేటీఆర్, పంచాయతీరాజ్ ఏఈ తిరుపాలయ్య పాల్గొన్నారు. అదే విధంగా మండలంలోని తక్కెళ్లపాడు గ్రామంలో గ్రామసభ జరిగింది.

సమస్యల పరిష్కారం కోసమే గ్రామసభలు

దర్శి ఆగస్టు 23 : ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు టీడీపీ కూటమి ప్రభుత్వం గ్రామసభలను నిర్వహిస్తుందని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ చెప్పారు. మండలంలోని కొత్తపల్లిలో శుక్రవారం జరిగిన గ్రామసభలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాల అమలు కోసం అవసరమైన పనులను నిర్వహించేందుకు అధికారులకు అర్జీలు అందించాలన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ సారథ్యంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కుసుమకుమారీ, సీడీపీవో భారతి పాల్గొన్నారు. మండలంలో అన్నీ పంచాయితీల్లో అధికారులు గ్రామసభలు నిర్వహించి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా సీసీరోడ్లు, మురికి కాల్వలు, గోకులాల నిర్మాణాలకు నిధులు విడుదల చేయాలని అర్జీలు అందించారు. పలువురు వృద్ధులు పింఛన్ మంజూరుకు అర్జీలు ఇచ్చారు.

ఆంధ్రజ్యోతి ప్రతి అవసరానికి వేగవంతమైన ఫలితం ప్రతిరోజు క్లాసిఫైడ్స్

WANTED
■ రాధాకృష్ణ మందిరం, పాపరాజుతోట, చీరాల గుడిలో అర్చకులు కావలయును. ఆచార్యులుగాని, బ్రాహ్మణులు గాని కావలయును, గృహవసతి కలదు. సంప్రదించవలసిన నెంబర్: 944126990, 8008434383.
AJO-190410

WANTED
■ RBL బ్యాంక్, ఒంగోలు నందు పని చేయుటకు (DRA సర్టిఫికేట్ గల) కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతము. సంప్ర॥ సెల్: 9248592495
AJO-200059

WANTED
■ నెలవారి జీతము పద్ధతిలో ఉద్యోగ అవకాశములు కలవు. ఆసక్తిగలవారు పూర్తి వివరములకు మధురశ్రీ మార్ట్ ప్రైవేట్ లిమిటెడ్ ఒంగోలు. సెల్: 9490469703
AJO-200060

WANTED
■ 6 నుండి 9వ తరగతి వరకు బయాలజీ బోధించుటకు ఆడ / మగ టీచర్ కావలెను. హాస్టల్ వసతి కలదు. హాస్టల్‌లో వంట మనిషి, హెల్పర్ కావలెను. సెల్: 9000845433.
AJO-190359

WANTED
■ ఒంగోలు సమతానగర్‌లోని శ్రీ గాయత్రి గ్రామర్ స్కూల్ నందు పనిచేయుటకు లేడీ కంప్యూటర్ టీచర్ కావలెను. సంప్రదించండి. సెల్: 9014404155
AJO-295

WANTED
■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను / పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 18k. Ph: 9160900024, 9640400073
AJH-16356

DISTANCE EDUCATION
■ గీతం డిగ్రీ కాలేజి, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఆథరైజ్డ్ స్టడీ సెంటర్ నందు B.A, BBA, B.Com, B.Lisc, MA(ALL), M.Com, MHRM, MSW కోర్సులకు అడ్మిషన్లు జరుగుచున్నవి. ఒంగోలు. సెల్: 98491 24970.
AJO-200101

PLOT FOR SALE
■ CRDA approved Chodavaram, Vijayawada gated layout Plots, 15 minutes from Benz Circle beautiful location between Krishna River & KEB Canal. M-9948099840, 9866602266
AJH-98269

BUSINESS
■ వాలంటీర్స్ Male & Females కి శుభవార్త నెలకు లక్ష రూపాయలకు పైగా 1 సం.లో 25 లక్షల నుండి 50 లక్షల వరకు సంపాదించుకొనే అద్భుత అవకాశం విజయా శాండల్ ఫుడ్ ప్రొడక్ట్స్ సం.99497 96940
AJB -194846

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు,చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి దినపత్రిక ద్వారా ఇప్పుడు మీ ఆత్మీయులకు ప్రకటనలతో మరింత చేరువకండి.
జన్మదిన శుభాకాంక్షలు | వివాహ/షష్టిపూర్తి శుభాకాంక్షలు
విదేశీయాన / స్వదేశాగమన శుభాకాంక్షలు | లీగల్ నోటీసులు బ్యాంకు ప్రకటనలు
ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు | మొదలగు అన్ని రకముల పత్రికా ప్రకటనలకు మీ ఏరియాలోని మా ప్రతినిధిని సంప్రదించండి. ప్రతి ప్రకటనపై GST 5% అదనం.
ఒంగోలు : 99854 11071, 97036 18694, 99854 11483
చీమకుర్తి : 96525 55752
చీరాల : 99859 21376
మార్కాపురం : 99859 21358
కందుకూరు : 97036 18697
కనిగిరి : 99854 11483
గిద్దలూరు : 99859 21358
ఆంధ్రజ్యోతి దినపత్రిక కొరకు సంప్ర॥ 9985411484

వైసీపీ పాలనలో పడకేసిన పంచాయతీరాజ్ వ్యవస్థ

» మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ధ్వజం

సంతమాగులూరు, ఆగస్టు 23: గత వైసీపీ పాలనలో పంచాయతీరాజ్ వ్యవస్థ పడకేసిందని రాష్ట్ర విద్యుత్ శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్ ధ్వజమెత్తారు. శుక్రవారం సంతమాగులూరు మండలం మక్కెనవారిపాలెంలో జరిగిన గ్రామ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఐదేళ్ల పాటు గ్రామాలు కనీసం వీధి లైట్లు కూడా లేకుండా చీకట్లో మగ్గాయని అన్నారు. గ్రామాల్లో అత్యవసర పరిస్థితి ఎదురైతే కనీసం బ్లీచింగ్ కూడా చల్లిన పరిస్థితి కూడా లేకుండా పోయిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటైన కూటమి ప్రభుత్వంతో నేడు గ్రామాలు కొత్తగా చిగురులు తొడుగుతున్నాయని చెప్పారు. పూర్వ వైభవం కోల్పోయిన పంచాయతీ వ్యవస్థకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కొత్త ఊపిరి ఇస్తున్నారని పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి గత ఐదేళ్లలో పంచాయతీలకు చెందాల్సిన రూ.13వేల కోట్లు తన సొంత ఖాతాకు మళ్లించుకుని గ్రామీణాభివృద్ధికి ద్రోహం చేశారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆరోపించారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రెండు నెలల్లోనే గ్రామీణాభివృద్ధి కోసం 15వ ఆర్థిక సంఘం నుంచి వచ్చిన రూ.990కోట్లు, జల్ జీవన్ మిషన్ పథకం కింద రాష్ట్ర వాటాగా రూ.500కోట్లు మొత్తం రూ.1,490కోట్లను గ్రామ పంచాయతీల ఖాతాలకు జమ చేశారన్నారు. గ్రామ పంచాయతీలపై జగన్మోహన్ రెడ్డి చూపిన వివక్షను తట్టుకోలేక వైసీపీ మద్దతుతో గెలిచిన సర్పంచులే ఆ పదవులకు దూరంగా ఉన్నారు. పంచాయతీల్లో రోడ్లు ఊడ్చేందుకు చీపుర్లు కూడా లేక సర్పంచులు అప్పులు చేసి పంచాయతీలను నిర్వహించే స్థితికి జగన్మోహన్ రెడ్డి తెచ్చారన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీల కూటమి ప్రభుత్వ సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధి వైపుగా వడివడిగా అడుగులు వేయడం గ్రామ సభల ద్వారా ప్రారంభమవుతుందని మంత్రి రవికుమార్ పేర్కొన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సుబ్బారావు, తహసీల్దార్ కె.రవి బాబు, ఎంపీడీవో రాంప్రసాద్, తేలప్రోలు రమేష్, చేవూరి వాసిరెడ్డి, ఆట్లా చినవెంకటరెడ్డి, గొట్టిపాటి చౌదరి బాబు, చింతా రామారావు, దుద్దేల గాలియ్య, మక్కెన శ్రీనివాసరావు, ఏలూరి శ్రీనివాసరావు, సర్పంచ్ దారా సుజాత, ఎంపీటీసీ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.


సంతమాగులూరు: మక్కెనవారిపాలెంలో మాట్లాడుతున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్


మార్టూరులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

పంచాయతీరాజ్‌ను బలోపేతం చేయడమే లక్ష్యం

మార్టూరు, ఆగస్టు 23: పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. ఇందుకోసం గ్రామసభలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని చెప్పారు. శుక్రవారం మార్టూరు, ఇసుకదర్శిలో జరిగిన గ్రామ సభలలో ఆయన మాట్లాడారు. గాంధీజీ కలలుకన్న గ్రామ స్వరాజ్యం తీసుకురావాలనే ఆశయంతో ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్టు చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వం సర్పంచ్‌లను ఉత్సవ విగ్రహాలుగా చూసిందన్నారు. అన్నిశాఖల అధికారులు సమన్వయంతో బాధ్యతగా పనిచేయాలన్నారు. సక్రమంగా పనిచేయకపోతే సహించేదిలేదన్నారు. స్వయం సమృద్ధితో పంచాయతీలు కళకళ లాడాలన్నారు. గ్రామాలకు ఆదాయం, అభివృద్ధి పెంచేలా ప్రణాళిక రచించామన్నారు. ఈసందర్భంగా గ్రామ సభలలో ప్రజల నుంచి అర్జీలను ఎమ్మెల్యే స్వీకరించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు, ఈవోఆర్డీ సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శి తన్నీరు శ్రీనివాసరావు, సర్పంచ్ భుక్యా సుమితాబాయి, స్థానిక టీడీపీ, జనసేన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



చీరాల: దేశాయిపేటలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొండయ్య

పంచాయతీరాజ్ వ్యవస్థకు జవసత్వాలు

వేటపాలెం(చీరాల), ఆగస్టు 23: పంచాయతీరాజ్ వ్యవస్థకు ప్రభుత్వం జవసత్వాలు తీసుకువస్తుందని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అన్నారు. శుక్రవారం చీరాల నియోజకవర్గంలోని అన్ని పంచాయతీలలో గ్రామ సభలు నిర్వహించారు. ఈక్రమంలో వేటపాలెం మండలం దేశాయిపేట, కొత్తపేట, చీరాల మండలం గవినివారిపాలెం, కావూరివారిపాలెంలో నిర్వహించిన గ్రామ సభల్లో ఎమ్మెల్యే కొండయ్య పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో 17,500 కిలోమీటర్ల మేర సీసీ రోడ్ల నిర్మాణానికి సీఎం చంద్రబాబు పర్యవేక్షణలో ప్రణాళికలు రూపొందుతున్నాయన్నారు. గ్రామాల్లో పారిశుధ్యం మెరుగు కోసం పది వేల కి.మీ.మేర డ్రయినేజీల నిర్మానానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్టు చెప్పారు. ప్రజాప్రతినిధులు, అధికారులు జవాబుదారీతనంగా ఉన్నప్పుడే ప్రజల మన్ననలు పొందుతామన్నారు. కార్యక్రమంలో చీరాల, వేటపాలెం తహసీల్దార్లు గోపికృష్ణ, పార్వతి, ఎంపీడీవోలు నేతాజీ, శర్మ, ఎస్ఆర్ఈజీఎస్ అధికారులు, సిబ్బంది, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు గ్రామ సభలు దోహదం

బల్లికురవ, ఆగస్టు 23: గ్రామాలలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహిస్తుందని ఎంపీడీవో రాంబాబు తెలిపారు. శుక్రవారం మండలం లోని 21 గ్రామ పంచాయతీలలో సభలు జరిగాయి. బల్లి కురవలో జరిగిన సభలో ఎంపీడీవో మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడేలా అభివృద్ధి పనులు చేపడతామని చెప్పారు. ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే గ్రామ సభలలో చెబితే త్వరలో పరిష్కారం చేస్తామన్నారు.

గ్రామాలలో జరిగిన సభలలో సర్పంచ్‌లు, ప్రత్యేకాధికారులు, తహసీల్దార్ రవికుమార్, రమేష్, రామాంజనేయులు, హనుమంతరావు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఉపాధి పనులతో గ్రామాల అభివృద్ధి

పంగులూరు, ఆగస్టు 23: ఉపాధి హామీ నిధులతో చేపట్టే వివిధ పనులతో గ్రామాలు వేగవంతంగా అభివృద్ధి చెందుతాయని ఎంపీడీవో బి.రామాంజనేయులు అన్నారు. ప్రణాళికాబద్ధంగా చేపట్టే అభివృద్ధి పనులకు ప్రజలు సహకరించాలని కోరారు. శుక్రవారం మండలంలో అన్ని గ్రామాల్లో సభలు నిర్వహించారు. పంగులూరులో జరిగిన గ్రామ సభలో ఎంపీడీవో మాట్లాడుతూ ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను అర్జీల రూపంలో అందజేయాలని కోరారు. పంట కాలువలలో పెరిగిన చిల్ల చెట్లను తొలగించి నీటి పారుదలకు ఆటంకం లేకుండా చూడాలని రైతు సంఘం ప్రతినిధులు కోరారు.

కార్యక్రమంలో సర్పంచ్ గుడిపూడి నాగేంద్రం, జడ్పీటీసీ రాయిణి ప్రమీల, కార్యదర్శి సునీత, పశువైద్యాధికారి మురళీకృష్ణ, టీడీపీ మండల అధ్యక్షుడు రావూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఎంఈవో వీరాంజనేయులు, ఏఈ రామ్‌కుమార్, కిషోర్‌బాబు, ఎంపీఎం జ్యోతి ప్రసాద్, ఏపీవో సంతోషం, ఏవో సుబ్బారెడ్డిల నేతృత్వంలో పలు గ్రామాలలో జరిగిన సభలలో సర్పంచ్‌లు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.


కఠారివారిపాలెంలో మాట్లాడుతున్న వేటపాలెం ఎస్ఐ వెంకటేశ్వర్లు

పల్లె నిద్ర.. ప్రశాంత వాతావరణం

» కఠారివారిపాలెంలో పాల్గొన్న ఎస్ఐ

చీరాల, ఆగస్టు 23: గ్రామాల్లో ప్రశాంత వాతావరణానికి ఎస్పీ తుషార్ డూడి ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రతి శుక్రవారం రాత్రి ఒక్కో చోట పల్లె నిద్ర పేరుతో బస చేస్తారు. అక్కడి వారితో మాట్లాడతారు. ఆప్రాంతంలో అప్పటి వరకు ఉన్న పరిస్థితులు, కేసులు, వివాదస్పద వ్యక్తులు తదితర అంశాలపై ఆరా తీస్తారు. వివాదాస్పద వ్యక్తులకు ప్రత్యేకంగా కౌన్సెలింగ్ ఇస్తారు.

ఈనేపథ్యంలో వేటపాలెం ఎస్సై ఎం. వెంకటేశ్వర్లు, సిబ్బందితో కలసి శుక్రవారం రాత్రి మండల పరిధిలోని కఠారివారిపాలెంలో పల్లెనిద్రలో భాగంగా బస చేశారు. గ్రామంలో గతంలో నెలకొన్న పరిణామాలు, ప్రస్తుత పరిస్థితుల క్రమంలో గ్రామస్థుల చట్టాలపై అవగాహన కల్పించుకోవల్సిన ఆవశ్యకతను ఎస్సై వివరించారు. శనివారం ఉదయం అవసరమైన అంశాలపై కౌన్సెలింగ్ ఇచ్చి అల్పాహారం కూడా అక్కడే తీసుకొని, ఆ తరువాత పోలీస్‌లు తమ విధులకు హాజరవుతారని పోలీస్ వర్గాలు తెలిపాయి.

CUB TRUST AND EXCELLENCE SINCE 1904

సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్

క్రెడిట్ రికవరీ మరియు మేనేజ్‌మెంట్ శాఖ

పరిపాలనా కార్యాలయము : నం. 24-B, గాంధీనగర్, కుంబకోణం - 612001. ఇ-మెయిల్ ID: crmd@cityunionbank.in

ఫోన్ : 0435-2432322, ఫ్యాక్స్ : 0435-2431746

SARFAESI చట్టం 2002 క్రింద ఈ-టెండరు - సహిత - వేలం అమ్మకం ప్రకటన

ఋణగ్రహీతలు/హామీదారులు : నం. 1) శ్రీ గొల్లప్రోలు కృష్ణ, తండ్రి శ్రీ రాములు, డి.నం.1-38/ఎ, బచ్చులవారిపాలెం, పుల్లరివారి పాలెం, వేటపాలెం మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523187 నం.2) శ్రీమతి గొల్లప్రోలు సుబ్బాయమ్మ, భర్త గొల్లప్రోలు కృష్ణ, డి.నం.1-38/ఎ, బచ్చులవారిపాలెం, పుల్లరివారి పాలెం, వేటపాలెం మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523187. నం.3) మెసర్స్ కైలాస్ హెచరీ, డి.నం.2/238, బచ్చులవారిపాలెం, పుల్లరివారిపాలెం, వేటపాలెం మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్- 523187. నం.4) మెసర్స్ తేజ ఆక్వా ఎంటర్‌ప్రైజెస్, డి.నం.3/70, పుల్లరివారి పాలెం గ్రామం, రామన్నపేట, వేటపాలెం మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523187. నం.5) శ్రీ మాచని మాధవ, తండ్రి వెంకటస్వామి, డి.నం.1-60, బచ్చులవారిపాలెం, పుల్లరివారిపాలెం, వేటపాలెం మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523187. నం.6) శ్రీ కోల శ్రీనివాస రావు, తండ్రి బాల రామయ్య, డి.నం.6-109ఎ, పందిళ్ళపల్లి గ్రామం, వేటపాలెం మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523187, నం.7) శ్రీ గొల్లప్రోలు తులసీరామ్ తండ్రి శ్రీ రాములు, డి.నం.1-38, బచ్చులవారిపాలెం, పుల్లరివారిపాలెం, వేటపాలెం మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523187. నం.8) శ్రీ గొల్లప్రోలు రాజా తండ్రి శ్రీ రాములు, డి.నం.1-38/ఎ, బచ్చులవారిపాలెం, పుల్లరివారి పాలెం, వేటపాలెం మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్- 523187. నం.9) శ్రీ గద్దం శ్రీనివాస రావు తండ్రి శ్రీ రాములు, డి.నం.6-66, కొత్తపాలెం, చల్లారెడ్డి పాలెం, వేటపాలెం మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్- 523187.నం.10) శ్రీ వాకా వెంకటేశ్వర్లు, తండ్రి పెద వెంకటేశ్వర్లు, డి.నం.1-93, బచ్చులవారిపాలెం, పుల్లరివారి పాలెం, వేటపాలెం మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523187 వారి నుండి 9.07.2024 నుండి చార్జి చేయబడే తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు, ఏమేని ఇతర బకాయితో కలిపి 08.07.2024 నాటికి రూ.4,17,50,483/- (రూపాయలు నాలుగు కోట్ల పదిహేడు లక్షల యాభై వేల నాలుగు వందల ఎనభై మూడు మాత్రమే)లను రాబట్టుకొనుటకు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లోని రూలు 8(6) & 9 క్రింద, SARFAESI చట్టం 2002 క్రింద సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్‌కు తనఖాపెట్టిన దిగువ ఆస్తి / ఆస్తులు బ్యాంక్ అధీకృత అధికారిచే ఈ-టెండరు-సహిత-బహిరంగ వేలంలో విక్రయించబడును.

మా బ్యాంక్‌కు తనఖా పెట్టబడిన స్థిరాస్తులు

షెడ్యూలు-బి : (శ్రీ గొల్లప్రోలు కృష్ణ, తండ్రి శ్రీ రాములుకు చెందిన ఆస్తి)

ప్రకాశం జిల్లా, ఒంగోలు సబ్ జిల్లా, కొత్తపట్నం మండలం, పాదర్తి గ్రామపంచాయతీ మరియు గ్రామ సర్వే నం.786/6, పాదర్తి, ఎ.4.40 సెంట్ల విస్తీర్ణం కలిగిన భూమి మరియు దానిలో "కైలాస్ హెచరీ" అనే పేరు మరియు శైలిలో ఉన్న హెచరీ. సరిహద్దులు: తూర్పు: పెరివలి బ్రిజేంద్ర ప్రసాద్ వ్యవసాయ భూమి, దక్షిణం: సిద్దాల నాగమ్మ వ్యవసాయ భూమి, పశ్చిమం: డొంక, ఉత్తరం: షేక్ మాలిక్ బాషా, షేక్ కాలేశా విక్రయించిన వ్యవసాయ భూమి.

రిజర్వు ధర: రూ. 3,60,00,000/-

(రూపాయలు మూడు కోట్ల అరవై లక్షలు మాత్రమే)

ఈ-వేలం వివరాలు

ఈ-టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీ :	ప్రదేశం
10-09-2024	సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, ఒంగోలు శాఖ, నం.37-1-167(55), గ్రౌండ్ ఫ్లోర్, వాసు ప్లాజా, కర్నూల్ రోడ్, ఒంగోలు, ప్రకాశం, ఆంధ్రప్రదేశ్-523002. టెలిఫోన్ నం.08592-282912, సెల్ నం.9347078104

ఈ-టెండరు-సహిత-వేలం అమ్మకం నియమ నిబంధనలు :

1. కాగోరు బిడ్డర్లు వేలంలో స్వయంగా పాల్గొనవలెను మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అందుకు సంబంధించి ఆతను/ఆమె కొరకే ఆతను/ఆమె బిడ్డింగ్ వేస్తున్నట్లు వ్రాతపూర్వక ప్రకటన ఇవ్వవలసి ఉంటుంది. 2. కాగోరు బిడ్డర్లు మేనేజర్, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, ఒంగోలు శాఖ, నం.37-1-167(55), గ్రౌండ్ ఫ్లోర్, వాసు ప్లాజా, కర్నూల్ రోడ్, ఒంగోలు, ప్రకాశం, ఆంధ్రప్రదేశ్-523002 వారి నుండి టెండరు ఫారాలను పొందవచ్చును. 3. కాగోరు బిడ్డర్లు వారి బిడ్లను "సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్" పేరున రిజర్వు ధరలో 10 శాతం బయానా కొరకు తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ / పే ఆర్డర్ రూపంలో ఉన్నదానితోపాటుగా ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.12.00 గం.కు లేదా ఆలోగా అధీకృత అధికారి, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ వారి చిరునామాకు సీలు ఎన్వలప్‌లలో నిర్దిష్టపరిచిన టెండరు ఫారంలో మాత్రమే వారి బిడ్లను దాఖలు చేయవలెను. 4. ఆస్తి తనిఖీ మరియు ఇతర వివరాల కొరకు కాగోరు కొనుగోలుదారు టెలిఫోన్ నం.08592-282912, సెల్ నం.9347078104లను సంప్రదించవచ్చును. 5. ఆస్తి / ఆస్తులు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" ప్రాతిపదికన విక్రయించబడతాయి. 6. ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.01.00 గం.కు కాగోరు బిడ్డర్ల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరవబడతాయి. అమ్మకం సాధారణంగా ముగింపు టెండర్ల రూపంలోనే ఉంటుంది. అధీకృత అధికారి తన విచక్షణ మేరకు టెండరు ప్రక్రియ ముగింపు సమయంలో స్వీకరించబడిన దానికన్నా అత్యధిక బిడ్‌ను కోట్ చేయుటకు ఆసక్తి వ్యక్తం చేసిన బిడ్డర్ల మధ్య బహిరంగ వేలం నిర్వహించవచ్చును మరియు అటువంటి సందర్భంలో అత్యధిక బిడ్ వేసిన వ్యక్తికే అమ్మకం సంక్రమిస్తుంది. అయితే అమ్మకం సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ నిర్ధారణకు లోబడి ఉంటుంది. 7. గెలుపొందిన బిడ్డరు అమ్మకం పూర్తయిన వెంటనే అమ్మకం మొత్తంలో 25% (చెల్లించిన బయానా కలిపి) చెల్లించాలి మరియు మిగిలిన 75% మొత్తమును అమ్మకం నిర్ధారణ తేదీ నుండి 15 రోజులలోగా చెల్లించాలి. లేనిచో ముందుగా డిపాజిట్ చేసిన 25% మొత్తం స్వాధీనం చేసుకొనబడుతుంది. 8. ఇందులో నిర్దిష్టపరచిన కాలపరిమితిలోగా మొత్తం అమ్మకం ప్రతిఫలం అందుకున్న తరువాత మాత్రమే గెలుపొందిన కొనుగోలుదారు పేరు మీద అమ్మకం సర్టిఫికెట్‌ను అధీకృత అధికారి జారీ చేస్తారు. 9. చట్టం క్రింద వర్తించు విధంగా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు వంటి కన్వేయన్స్ కొరకు చెల్లించాల్సిన చార్జీలు/ఫీజులు గెలుపొందిన కొనుగోలుదారు భరించవలసి ఉంటుంది. 10. ప్రభుత్వానికి, ప్రభుత్వ రంగ సంస్థలకు మరియు స్థానిక సంస్థలకు బకాయిలు ఉన్న ఏమేని చట్టబద్ధ బకాయిలు (న్యాయపరంగా ఇంటి పన్ను, విద్యుత్ చార్జీలు మరియు ఇతర బకాయిలు) TDS, GST గెలుపొందిన బిడ్డరే చెల్లించాలి. 11. ఎటువంటి కారణం తెలియజేయకుండా బిడ్లను అంగీకరించు లేదా తిరస్కరించు లేదా అమ్మకాన్ని వాయిదా వేయు లేదా రద్దు చేయు అన్ని అధికారాలు అధీకృత అధికారి కలిగి ఉన్నారు.

ప్రదేశం : కుంబకోణం, తేదీ : 11.07.2024 — అధీకృత అధికారి

నమోదిత కార్యాలయం: 149, T.S.R. (Big) స్ట్రీట్, కుంబకోణం, తంజావూరు జిల్లా, తమిళనాడు-612001, CIN - L65110TN1904PLC001287, టెలిఫోన్ నం.0435-2402322, ఫ్యాక్స్:0435-2431746, వెబ్‌సైట్:www.cityunionbank.com

వైభవంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

అద్దంకి, ఆగస్టు 23: శింగరకొండ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలను నిర్వహించారు. సుమారు వంద మంది మహిళా భక్తులు వరలక్ష్మీ వ్రతాల పూజలలో పాల్గొన్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈవో కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అద్దంకి పట్టణంలోని చక్ర సహిత వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో శ్రావణమాసం మూడవ శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. హోమం నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు.

చినగంజాంలో.. చినగంజాం, ఆగస్టు 23: స్థానిక భూ సమేత భావనారాయణస్వామి దేవస్థానంలో శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని నిర్వహించిన సామూహిక రాజ్యలక్ష్మీ వ్రతాలు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఆలయ పూజారి మోహన లక్ష్మీనరసింహాచార్యులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు జరిపారు. అనంతరం శాస్త్రోక్తంగా మహిళా భక్తులచే సామూహిక వ్రతాలు నిర్వహించారు. పూజల తదనంతరం తీర్థ ప్రసాదాలను వినియోగం చేశారు. వ్రతాలలో పాల్గొన్న మహిళా భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఆలయ సేవాదళ్ సభ్యులు జి. పిచ్చయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


అద్దంకిలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక అలంకరణలో అమ్మవారు


శింగరకొండ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం వద్ద నిర్వహించిన సామూహిక వరలక్ష్మీ వ్రతాలలో పాల్గొన్న మహిళలు


చినగంజాం: సామూహిక రాజ్యలక్ష్మీ వ్రతాలలో పాల్గొన్న మహిళా భక్తులు

గ్రామాల సుస్థిర అభివృద్ధికి కృషి

» మండల ప్రత్యేకాధికారి హనుమంతరావు

చినగంజాం, ఆగస్టు 23: రాష్ట్ర ప్రభుత్వం ఉపాధిహామీ పథకం ద్వారా గ్రామాల సుస్థిర అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు మండల ప్రత్యేకాధికారి సీహెచ్ హనుమంతరావు అన్నారు. చినగంజాం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ రాయని ఆత్మారావు అధ్యక్షతన శుక్రవారం జరిగిన గ్రామ సభలో ఆయన మాట్లాడారు. రాజుబంగారుపాలెం, చినగంజాం గ్రామ సభలలో పాల్గొన్న తహసీల్దార్ జి.ప్రభాకరరావు, ఎంపీడీవో కె.స్వరూపరాణిలు మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతో గ్రామ ప్రణాళికలు తయారుచేసి వాటిని అమలు పరిచినప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు.

మండల పరిధిలోని 12 గ్రామ పంచాయతీలలో గ్రామ సభలను నిర్వహించి, ఉపాధి హామీ పథకం ద్వారా నిర్వహించే పనులను గుర్తించారు. గ్రామ సభలలో నోడల్ అధికారులు డి.దాసు, ఎస్.కోటేశ్వరరావు, ఎన్.వేణుగోపాలకృష్ణమూర్తి, కె.అంజిబాబు, కె.భాస్కరరావు, జి.రాజశేఖర్, జి.లక్ష్మీదేవి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, గ్రామ కార్యదర్శులు, టీడీపీ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మేదరమెట్ల, ఆగస్టు 23: మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ సాధినేని ప్రసన్నకుమారి అన్నారు. తద్వార గ్రామాల్లో అభివృద్ధి పనులను పూర్తి చేసుకోవాలని చెప్పారు. శుక్రవారం తిమ్మనపాలెంలో జరిగిన గ్రామ సభలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పొలాలకు వెళ్లే లింక్ రోడ్లు, నీటి పారుదలకు అవసరమైన కాలువలు, శ్మశానాల ప్రహరీలు, అవసరమైన చోట్ల సిమెంటు రోడ్లు నిర్మాణం ఉపాధి హామీ పథకం ద్వారా చేసుకోవచ్చునని చెప్పారు. పండ్ల తోటల పెంపకం, నీటి కుంటల తవ్వకం కోసం ఈ పథకాన్ని నియోగించుకోవచ్చునని చెప్పారు.

కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్‌బాబు, అద్దంకి రూరల్ సీఐ శివరామకృష్ణరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే, మండలంలోని అన్ని గ్రామాల్లో జరిగిన సభలలో రైతులు తమకు అవసరమైన అన్ని ప్రణాళికలు చేర్పించారు.

మార్టూరు: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా శుక్రవారం మండలంలోని అన్నిగ్రామాలలో సభలు నిర్వహించారు. ఆయా గ్రామ పంచాయతీల వద్ద పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. అదేవిధంగా యద్దనపూడి మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణకుమారి, తహసీల్దార్ నాగరాజు, అధికారులు, పంచాయతీల కార్యదర్శులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



మేదరమెట్ల: గ్రామ సభలో మాట్లాడుతున్న ఎంపీపీ సాధినేని ప్రసన్నకుమారి

ఇంకొల్లు: ఇంకొల్లులో శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో జాతీయ ఉపాధి హామీ పథకంలో గ్రామాల అభివృద్ధికి పనుల గుర్తింపుపై సర్పంచ్ ఏజర్ల ప్రసన్న అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలోని పలు ప్రధానసమస్యలతో తాము పడుతున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి ప్రజలు తీసుకొచ్చారు. ఈవోఆర్డీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇంకొల్లు పంచాయతీ పరిధిలో జాతీయ ఉపాధి హామీ నిధులతో అభివృద్ధి పనులు చేసేందుకు కోటి ఆరు లక్షలతో ప్రతిపాదనలు తయారుచేశామన్నారు. సభలో టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కార్యక్రమంలో పాలేరు రామకృష్ణ, కరి శ్రీనివాసరావు, బెల్లం సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు. గంగవరం, భీమవరం, ఇడుపులపాడు, కొణికి, సూదివారిపాలెం, నాగండ్ల, సుబ్బారెడ్డిపాలెం గ్రామాలలోనూ గ్రామసభలు జరిగాయి.

కారంచేడు(పర్చూరు): కారంచేడు మండలంలో శుక్రవారం జరిగిన గ్రామ సభలు ప్రశాంతంగా జరిగాయి. మండలంలోని 14 గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌ల అధ్యక్షతన సభలు నిర్వహించారు. ఈ సభల్లో ప్రత్యేక నోడల్ అధికారులు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు. కారంచేడులో తహసీల్దార్ కె.నరసింహారావు, స్వర్ణలో ఎంపీడీవో పి.లక్ష్మీనారాయణ, కుంకలమర్రులో ఈవోఆర్డీ ఆర్.రమేష్‌బాబు, పోతినవారిపాలెంలో ఎంఈవో మొలబంటి వెంకటేశ్వర్లు, నాయుడువారిపాలెంలో ఏవో సుధీర్‌బాబు పాల్గొన్నారు.

అలాగే, కొడవలివారిపాలెంలో ఎంఈవో సత్యనారాయణ, దగ్గుబాడులో పీఆర్ ఏఈ సీహెచ్ రామచంద్రుడు, జరుబులవారిపాలెంలో ఏపీఎం మధుసూదనరావు, యర్రంవారిపాలెంలో విద్యుత్‌శాఖ అధికారి, తదితరులు పాల్గొన్నారు.

గొయ్యిలోకి దూసుకుపోయిన కారు.. తప్పిన ప్రమాదం

అద్దంకి, ఆగస్టు 23: కారు అదుపుకాక లోతైన గొయ్యిలోకి దూసుకుపోయిన ఘటన భవనాసి చెరువు సమీపంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. మండలంలోని శింగరకొండ సమీపంలో భవనాసి చెరువు కట్ట వద్ద మలుపులో హైదరాబాద్ వైపు నుంచి ఒంగోలు వైపు వెళ్తున్న కారు శుక్రవారం సాయంత్రం అదుపుకాక లోతైన గొయ్యిలోకి దూసుకుపోయింది.

కారులో ఒక వ్యక్తి మాత్రమే ప్రయాణిస్తుండగా ఎలాంటి గాయాలు కాకుండా బయటపడ్డాడు. కారు బోల్తా పడకుండా నేరుగా దూసుకుపోవటంతో ప్రాణాపాయం నుంచి బయటపడినట్టు తెలుస్తుంది.


భవనాసి చెరువు సమీపంలో గొయ్యిలోకి దూసుకుపోయిన కారు


తహసీల్దార్ అదుపులో ఉన్న ఎడ్ల బండ్లు

ఉచిత ఇసుక విధానం అమలు అందరిబాధ్యత

కొత్తపేట(చీరాల), ఆగస్టు 23 : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత ఇసుక విధానం అమలు అందరి బాధ్యతని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య చెప్పారు. ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణా చట్ట విరుద్ధమని చెప్పారు. తహసీల్దార్ గోపికృష్ణ, సిబ్బంది పాతచీరాల పరిధి నుంచి ఇసుకను తరలిస్తున్న ఎడ్ల బండ్లను యజమానులతో సహా పట్టుకున్నారు. వాటిని తహసీల్దార్ కార్యాలయానికి తరలించారు. ఈక్రమంలో శుక్రవారం ఎడ్ల బండ్ల యజమానులు ఎమ్మెల్యే కొండయ్యను కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. తాము కేవలం రోజువారీ కూలీ గిట్టుబాటు అవుతుందని బండ్లతో ఇసుకను తోలుకుంటున్నామని చెప్పారు.

దీనిపై ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ ఎడ్ల బండ్లతో ఇసుక తవ్వకాలు, రవాణా కూడా నేరమన్నారు. ఎవరైనా తమ సొంత అవసరాలకు తోలుకోవచ్చునని చెప్పారు. అది కూడా తహసీల్దార్ల అనుమతి పత్రం పొంది మాత్రమే తోలుకోవాలన్నారు. అధికారులు పట్టుకున్న ఎడ్ల బండ్లను తొలితప్పుగా భావించి ఎలాంటి అపరాధ రుసుం లేకుండా విడుదల చేస్తారని చెప్పారు. ఈ క్రమంలో రెవెన్యూ అధికారులకు పట్టుబడ్డ ఎడ్ల బండ్ల యజమానుల నుంచి ఇకపై అనుమతి లేకుండా ఇసుక తోలమని సంతకాలు తీసుకుని ఎడ్ల బండ్లను పంపించి వేశారు. కార్యక్రమంలో వేటపాలెం, చీరాల తహసీల్దార్లు పార్వతి, గోపికృష్ణ, అధికారులు, ఎడ్ల బండ్ల యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతులకు చేయూత

బల్లికురవ, ఆగస్టు 23: గ్రామీణ ప్రాంతాలలో పాడి పరిశ్రమ అభివృద్ధికి చేయూత నిస్తామని కృష్ణ మిల్క్ యూనియన్ విజయ డెయిరి జిల్లా మేనేజర్ దిలీప్‌కుమార్ తెలిపారు. మండలంలోని ముక్తేశ్వరం గ్రామంలో శుక్రవారం గత నాలుగు నెలల కాలంలో కృష్ణ మిల్క్ కేంద్రానికి పాలుపోసిన రైతులకు రూ.లక్షా 47వేల బోనస్‌ను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఉపయోగపడేలా మూడు మాసాలకు ఒకమారు బోనస్‌ను అందజేస్తామన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సుబ్బారెడ్డి, ముక్తేశ్వరం సంఘం అధ్యక్షుడు సబ్బవిస్ బాలకృష్ణ, పలువురు మహిళలు పాల్గొన్నారు.

దాతల సహకారం మరులేనిది


బిందుశ్రీకి నగదు బహుమతి అందజేస్తున్న పెదగంజాం ఎంప్లాయీస్ అసోసియేషన్ సభ్యులు

చినగంజాం, ఆగస్టు 23: దాతల సహకారం మరువలేనిదని ప్రధానోపాధ్యాయుడు ఎం.దేవదత్తం అన్నారు. మండలంలోని పెదగంజాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2023-24లో జరిగిన పదో తరగతి పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు పెదగంజాం ఎంప్లాయీస్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం నగదు బహుమతులను అందజేశారు. పదో తరగతి పరీక్షలలో పాఠశాలలో మొదటి స్థానం సాధించిన మరుప్రోలు బిందుశ్రీకి రూ. ఐదు వేలు, రెండో స్థానం పొందిన యరమాల ఉమామహేశ్వరికి రూ.నాలుగు వేలు, మూడవ స్థానంలో నిలిచిన వడ్లమూడి పావని, వడ్లమూడి సాయి దివ్యలకు ఒక్కొక్కరికి రూ.మూడు వేలు, ఈవిద్యాసంవత్సరంలో పదో తరగతి చదువుతున్న మాచవరపు రాజ్‌కుమార్‌కు రూ.1,116 నగదు బహుమతులు అందజేశారు.

కార్యక్రమంలో పెదగంజాం ఎంప్లాయీస్ అసోసియేషన్ సభ్యులు ఆసోది బ్రహ్మానందరెడ్డి, పుట్టా చెంచారెడ్డి, ఆసోది దశరథరామిరెడ్డి, కుక్కల అంకిరెడ్డి, కుక్కల వెంకటేశ్వరరెడ్డి, ఆసోది వెంకటరమణారెడ్డి, ఎ.అంజిరెడ్డి, పి.మల్లికార్జునరెడ్డి, పెల్లేటి కృష్ణారెడ్డి, మరప్రోలు వీరారెడ్డి, పాఠశాల కమిటీ చైర్మన్ ఆసోది సుదర్శనరెడ్డి, వైస్‌చైర్మన్ రామపాటి మరియమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైద్యులకు సన్మానం

చినగంజాం, ఆగస్టు 23: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్యాధికారులు ఎస్.విజయ్‌భాస్కరరావు, పి.సాయిశ్రీచరణ్, ఎంఎన్‌వో పమిడాల సుబ్బారావును చినగంజాం గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్‌లు రాయని ఆత్మారావు, చెరుకూరి రాఘవయ్యలు, గ్రామ పెద్దలు శుక్రవారం ఘనంగా సన్మానించారు. సూపర్‌వైజర్ ఎం.చిరంజీవి అధ్యక్షతన జరిగిన సభలో సర్పంచ్, ఉపసర్పంచ్‌లు మాట్లాడుతూ అవార్డు గ్రహీత సుబ్బారావు రోగులకు అందిస్తున్న సేవలు మరువలేనివని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు షేక్ జిలాని, కొక్కిలిగడ్డ విష్ణు, సాయిబాబా, రైల్వే ఎస్ఐ జనార్దన్, తదితరులు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్‌కు విరాళం

వేటపాలెం(చీరాల), ఆగస్టు 23: కొణిజేటి చేనేతపురిలోని ఎంపీయూపీ ఆవరణలో ఏర్పాటుచేసిన సరస్వతి విగ్రహాన్ని ఎమ్మెల్యే కొండయ్య శుక్రవారం ఆవిష్కరించారు. సరస్వతిదేవికి పూజలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చక్కగా చదువుకుని, ఉన్నతంగా ఎదగాలని చెప్పారు. అనంతరం పలువురు దాతలు అన్న క్యాంటీన్‌కు రూ.1,05,580 విరాళంగా అందజేశారు. ముత్తు కుమరన్ రూ.50,116, సరళాదేవి రూ.25,116, దోగిపర్తి బాలకృష్ణ 10,116, కీర్తి పూర్ణచంద్రరావు రూ.10,116, బుర్ల సాంబశివరావు రూ.10,116 అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బధిరుల ఆశ్రమ పాఠశాలకు బియ్యం అందజేత

అద్దంకిటౌన్, ఆగస్టు 23: బాపట్ల జిల్లా అర్చక సమైక్య అధ్యక్షుడు మేడూరి జానకిరామ్ శుక్రవారం అద్దంకిలోని శ్రీ చైతన్య బధిరుల ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థులకు బియ్యం, స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. బధిరుల సమక్షంలో తన కుమారుడు చరణ్ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పి. సురేంద్రబాబుర, అద్దంకి సీమ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు జె.హనుమంతరావు, మేడూరి పావని, లాస్య నాగలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

600 మందికి అన్నదానం

అద్దంకిటౌన్, ఆగస్టు 23: అన్న క్యాంటీన్‌లో శుక్రవారం దాత 600 మందికి అన్నదానం నిర్వహించారు. మండలంలోని నాగులపాడుకు చెందిన కుంచాల లక్ష్మీనారాయణ తన సోదరి తన్నీరు శివకుమారి 10వ వర్ధంతి సందర్భంగా కార్యక్రమం నిర్వహించారు. అద్దంకిలోని అన్న క్యాంటీన్‌లో 600 టోకెన్లు (మూడు వేల రూపాయలు) కొనుగోలు చేసి క్యాంటీన్‌కు వచ్చిన వారందరికి భోజనం పెట్టించారు.

చిరుధాన్యాల సాగుతో ప్రయోజనం

కావూరివారిపాలెం(చీరాలటౌన్), ఆగస్టు 23: ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులు చిరుధాన్యాల సాగుతో ప్రయోజనం పొందుతారని డీపీఎం వాణిశ్రీ అన్నారు. చీరాల మండలం కావూరివారిపాలెంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆధ్వర్యంలో లేళ్ల వెంకటరమణారావుకు చెందిన మూడు ఎకరాల్లో కొర్రలు చల్లారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సిబ్బంది శ్రీనివాసరెడ్డి, శిరీష, కవిత, నిర్మల, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

విత్తనశుద్ధితో తెగుళ్ల నివారణ

ఇంకొల్లు, ఆగస్టు 23: మినుము తెగుళ్ల నివారణకు విత్తనశుద్ధి చేసుకోవాలని పర్చూరు ఏడీఏ ఎన్.మోహనరావు సూచించారు. పొలంబడి కార్యక్రమంలో భాగంగా మండలంలోని పావులూరులో మినుము, పత్తి పైర్లను ఆయన పరిశీలించారు. మినుములో పచ్చబూడిద తెగులు నివారణకు మైక్లోబుటానిల్ ఎకరాకు 200గ్రా నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. పత్తి పైరులో రసం పీల్చే పురుగుల నివారణకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. గొంగళిపురుగు నివారణకు తొలిదశలోనే వేపగింజల కషాయాన్ని ఉపయోగించాలన్నారు. కార్యక్రమంలో ఇంకొల్లు మండల వ్యవసాయాధికారి వేణుగోపాల్, అభ్యుదయరైతులు పాల్గొన్నారు.